# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :2 సంచిక : 273 (కాంప్లిమెంటరీ కాపీ) 07-7 - 2024 పేజీలు : 12

Digital Edition


## అమర్‌నాథ్ యాత్రకు తాత్కాలిక బ్రేక్



ప్రజా గొంతుక /జమ్ము కాశ్మీర్ :-

రాష్ట్రంలో కురుస్తున్న వర్షా ల కారణంగా అమర్‌నాథ్ యాత్రను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారు లు శనివారం ప్రకటించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నారు. రెండు మార్గాల్లోనూ యాత్రను నిలిపివేసినట్టు స్పష్టం చేశారు. బాల్తాల్, పహల్గాం మార్గా ల్లో గత రాత్రి నుంచి వర్షాలు కురుస్తుండడంతో యాత్రి కుల భద్రత నిమిత్తం ఈ చర్య తీసుకున్నట్లు వివరిం చారు. ఇవాళ శనివారం భారీ వర్షాలు పడే అవకాశం లేదని, అయితే అక్కడక్క డా జల్లులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేయడంతో అప్రమత్తతలో భాగంగా అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. అమర్‌నాథ్ ఆలయ గుహ, శేషనాగ్ శిఖరం వద్ద ఉష్ణోగ్రత గరిష్ఠంగా 15 డిగ్రీల సెల్సియస్ వరకు ఉంటుందని, ఇక రాత్రి సమయంలో ఉష్ణోగ్రతలు 5 డిగ్రీల సెల్సియస్‌కు పడిపో వచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఇక రాగల 4 రోజులలో పెద్ద వర్షపాతం ఉండదని, అయితే ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని పేర్కొంది...

## తెలుగు రాష్ట్రాల ను అభివృద్ధి చేద్దాం.. తెలంగాణ ఏపీ సీఎం ల భేటీ



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి శనివారం సాయంత్రం హైదరాబాద్లోని ప్రజాభవన్లో ముఖాముఖి భేటీ అయ్యారు. తొలుత ప్రజాభవన్ కు చేరుకున్న చంద్రబాబుకు సీఎం రేవంత్రెడ్డి, మంత్రులు పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. అనంతరం భేటీ అయి రెండు తెలుగు రాష్ట్రాల మధ్య పెండింగ్లో ఉన్న విభజన అంశాలపై ప్రధానంగా చర్చిస్తున్నారు. తెలుగు రాష్ట్రాలు కలిసి ముందుకు సాగేందుకు, ఉమ్మడిగా అభివృద్ధి సాధించేందుకు ఈ ఇద్దరు ముఖ్యనేతల సమావేశం వేదికైంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన తర్వాత తెలంగాణతో ఉన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపారు. హైదరాబాద్లో సమావేశమై రెండు సమస్యలను పరిష్కరించుకుందామని, సహకరించుకుంటూ ముందుకు సాగేందుకు ఈ భేటీ ఉపకరిస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి లేఖ రాశారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించడంతో ఇద్దరు నేతలు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రెండు రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు నీరబ్కుమార్ ప్రసాద్, శాంతికుమారి పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, రహదారులు భవనాలశాఖ మంత్రి బి.సి. జనార్దన్రెడ్డి, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి పీయూష్ కుమార్తో పాటు ఇతర శాఖల అధికారులు హాజరయ్యారు. తెలంగాణ నుంచి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్ తదితరులు చర్చల్లో పాల్గొన్నారు.



## రాష్ట్రంలో భయానక వాతావరణం, సృష్టిస్తున్నారు



ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

రాష్ట్రంలో చంద్రబాబు భయానక వాతావరణం సృష్టిస్తున్నారని మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. మునుపెన్నడూ రాష్ట్రంలో లేని చెడు సంప్రదాయానికి సీఎం చంద్రబాబు నాయుడు నాంది పలికారని విమర్శించారు. టీడీపీ శ్రేణుల దాడిలో గాయపడి కడప రిమ్స్ చికిత్స పొందుతున్న వైసీపీ కార్యకర్త అజయ్కుమార్ రెడ్డిని వైఎస్ జగన్ పరామర్శించారు.రాష్ట్రంలో చంద్రబాబు భయానక వాతావరణం సృష్టిస్తున్నారని మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. మునుపెన్నడూ రాష్ట్రంలో లేని చెడు సంప్రదాయానికి సీఎం చంద్రబాబు నాయుడు నాంది పలికారని విమర్శించారు. టీడీపీ శ్రేణుల దాడిలో గాయపడి కడప రిమ్స్ చికిత్స పొందుతున్న వైసీపీ కార్యకర్త అజయ్కుమార్ రెడ్డిని వైఎస్ జగన్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన.. టీడీపీ చేస్తున్న దాడులను వెంటనే ఆపేయాలని సూచించారు. దాడులు ఆపకపోతే అవే వాళ్లకు తిప్పికొడతాయని టీడీపీ గుర్తించాలని హెచ్చరించారు.

## కేసీఆర్ కు భారీ షాక్?:



శ్రీధర్ బాబును కలిసిన ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

ప్రజా గొంతుక న్యూస్ డెస్క్:

కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పార్టీకి మరో భారీ షాక్ తగిలేలా ఉంది. ఇప్పటికే పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీలో చేరగా.. తాజాగా ఏకంగా ఆరుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంత్రి, రంగారెడ్డి ఇంఛార్జ్ శ్రీధర్ బాబును కలవడం చర్చనీయాంశంగా మారింది. ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద రెడ్డి శనివారం మంత్రి శ్రీధర్ బాబును కలిశారు. తమ నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి ప్రతిపాదనలను మంత్రి శ్రీధర్ బాబుకు ఎమ్మెల్యేలు అందించారు.

## జిల్లాలో ఎంపీ రఘురాం రెడ్డి పర్యటన



ప్రజా గొంతుకఖమ్మం: ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ఆదివారం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 8 గంటలకు కరుణగిరిలోని ఫోర్త్ ఎంప్లాయిస్ చర్చిని సందర్శిస్తారు. ఆ తర్వాత ఉదయం 8: 30 గంటలకు వీడియోస్ కాలనీలోని సాయిబాబా గుడికి వెళ్లి ప్రత్యేక పూజలు చేయనున్నారు. 9 గంటలకు సీపీఎం జిల్లా కార్యాలయానికి, ఉదయం 10 గంటలకు సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) కార్యాలయానికి ఎంపీ రఘురాం రెడ్డి వెళ్ళనున్నారు. ఎన్నికలప్పుడు తనకు మద్దతునిచ్చి భారీ విజయాన్ని కృషి చేసినందుకు నాయకులు, శ్రేణులకు కృతజ్ఞతలు తెలుపునున్నారు. అనంతరం ఉదయం 11 గంటల నుంచి ఎస్ ఆర్ గార్డెన్స్ సమీపంలోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు అందుబాటులో ఉండనున్నారు. ప్రజలు నేరుగా వచ్చి తనను కలవొచ్చని, సమస్యలపై వినతులు ఇవ్వొచ్చని ఈ సందర్భంగా ఎంపీ ఒక ప్రకటనలో తెలిపారు.

## బీహార్ లో పిడుగుల వర్షం:9 మంది దుర్మరణం

ప్రజా గొంతుక న్యూస్, డెస్క్ బీహార్:జులై 06

బీహార్‌లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. పలుచోట్ల పిడుగులు పడ్డాయి. ఈ పిడుగుల కారణంగా గడిచిన 24 గంటల్లో 9 మంది దుర్మరణం పాలయ్యారు. ఆరు జిల్లాల్లో ఈ ఘటనలు చోటుచేసుకు న్నాయి. వాటిలో జహనా బాద్, మాదేపుర, ఈస్ట్చం పారన్, రోహ్‌తాస్, సరాన్, సుపౌల్ జిల్లాలు ఉన్నాయి. జహనాబాద్ జిల్లాలో ముగ్గురు, మాదేపుర జిల్లాలో ఇద్దరు, ఈస్ట్ చంపారన్, రోహ్‌తాస్, సరాన్, సుపౌల్ జిల్లాల నుంచి ఒక్కొక్కరు చొప్పున పిడుగుపాట్లకు బల య్యారు. ఘటనపై బీహార్ ముఖ్య మంత్రి నితీశ్ కుమార్ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించ నున్నట్లు ప్రకటించారు. ప్రజలు విపత్తు నిర్వహణ విభాగం అధికారుల సూచనలు పాటించాలని సీఎం సూచించారు. ఈ మేరకు సీఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

## వాట్సప్‌లోనూ వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేయొచ్చు




ప్రజా గొంతుక న్యూస్ డెస్క్::

ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరకు వస్తువులు విక్రయిస్తున్నారా? నాసిరకం ఉత్పత్తులు అంటగట్టి సేవాలోపానికి పాల్పడ్డారా? అయితే ఇక నుంచి మీ ఇంటి నుంచే వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేయొచ్చు. కేంద్ర వినియోగదారుల మంత్రిత్వ శాఖ ఇందు కోసం 'వాట్సప్ చాట్‌బాట్' సేవలను తీసుకొచ్చింది. వాట్సప్ నంబర్ 88000 01915 లో మొదట హాయ్ అని టైప్ చేయాలి. అక్కడి సూచనల ఆధారంగా వివరాలు నమోదు చేస్తే జాతీయ వినియోగదారుల కమిషన్ హెల్ప్‌లైన్‌లో ఫిర్యాదు నమోదవుతుంది. అనంతరం కేసు పరిష్కారం కోసం ఈ వివరాలు ఆయా జిల్లా వినియోగదారుల కమిషన్‌కు పంపుతారు. కేసు పరిష్కారం అయ్యే వరకు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తారు. దీంతో పాటు 1800114000 లేదా 1915 నంబర్‌కు కాల్ చేసి సైతం (ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు) ఫిర్యాదు చేయొచ్చు. ప్రతి రోజూ వేల ఫిర్యాదులు నమోదవుతుండగా, అందులో పరిష్కారమైన కేసులకు సంబంధించిన వివరాలను కేంద్ర వినియోగదారుల మంత్రిత్వశాఖ వెబ్‌సైట్‌లో 'ఎన్‌సీహెచ్ సక్సెస్ స్టోరీస్' పేరుతో పొందుపరుస్తోంది.

## ఈ నెల 22 నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు?

ప్రజా గొంతుక/న్యూ ఢిల్లీ



:జూన్ 18వ లోక్‌సభ కొలు వుదీరిన విషయం తెలిసిం దే. జూన్ 24వ తేదీన 18వ లోక్‌సభ మొదటి సెషన్ ప్రారంభం కాగా.. జూన్ 26న ఓం బిర్లా వరుసగా రెండోసారి లోక్ సభ స్పీకర్ గా ఎన్నికయ్యారు.బి ఇక తొలి సమావేశాలు ముగియడంతో ఇప్పుడు కేంద్రం బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఫిక్స్ చేసింది. ఈనెల 22వ తేదీ నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమా వేశాలు ప్రారంభం కానున్న ట్లు పార్లమెంటరీ వ్యవహా రాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు శనివారం ప్రకటించారు.ఆగస్టు 12 వరకూ ఈ సమావేశాలు జరగనున్నట్లు తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను జులై 23న లోక్‌సభలో ప్రవేశపెట్ట నున్నట్లు వెల్లడించారు.బిఇదిలా ఉండగా.. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఈ ఏడాది ఫిబ్రవరిలో మధ్యం తర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఎన్నిక ల అనంతరం పూర్తిస్థాయి లో బడ్జెట్ ప్రవేశపెట్టను న్నట్లు ప్రభుత్వం అప్పట్లో తెలిపింది.బిబిఈ నేపథ్యంలోనే కొత్త ప్రభుత్వం కొలువుదీరడంతో 2024-25 సంవత్సరానికి సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సభలో ప్రవేశ పెట్టనున్నారు...

జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



గద్వాల: జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. జడ్పీ పాలక వర్గం పదవి కాలం పూర్తి కావడంతో కలెక్టర్ ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ శనివారం జిల్లా పరిషత్ కార్యాలయానికి చేరుకొని బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మరియు జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు , కలెక్టర్ కు స్వాగతం పలికి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఛాంబర్ లో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నర్సింగ రావు సంతకాలు చేయించి బాధ్యతలు అప్పగించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయ సిబ్బందితో పరిచయం చేసుకొని సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకొని సిబ్బందికి పలు సూచనలు చేశారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరినమరోబిఆర్ఎస్,ఎమ్మెల్యే



ప్రజాగొంతుకన్యూస్జిల్లాస్టాఫ్రిపోర్టర్గద్వాలజిల్లా. ప్రధానప్రతిపక్షబీఆర్ఎస్పార్టీకిమరోషాక్,తగిలింది(ఏడవవికెట్,రూపంలో)గద్వాల,శాసనసభ్యులుబండ్ల. కృష్ణమోహన్ రెడ్డి పిసిసిఅధ్యక్షులు, ముఖ్యమంత్రి,ఎనుముల. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు దీప్ దాస్ మున్షి ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాగా ఇప్పటివరకు(ఆరుగురు) కాంగ్రెస్,పార్టీఎమ్మెల్యేలు( 8 ) మంది ఎమ్మెల్సీలు హస్తం గూటికి చేరారు.

# జర్నలిస్టులకు సన్మానం

బీసీ సంఘం ఆధ్వర్యంలో జర్నలిస్టులను సన్మానించిన చింతపల్లి శ్రీనివాస్ గౌడ్

సమాజంలో జర్నలిస్టులు ఫోర్త్ పిల్లర్

ప్రజలకు ప్రభుత్వానికి వారధి జర్నలిస్టులు

జర్నలిస్టులను సన్మానించుకోవడం గర్వంగా ఉంది



దేవరకొండ నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షుడు చింతపల్లి శ్రీనివాస్ గౌడ్

ప్రజా గొంతుక జూన్ 6 డివిజన్ ప్రతినిధి వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

జర్నలిస్టులు సమాజంలో ఫోర్త్ పిల్లర్ బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం స్థానిక ఐబీ లో నూతనంగా ఎన్నికైన దేవరకొండ ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు అధ్యక్షులు కార్యవర్గం కార్యవర్గ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టులు ఫోర్త్ పిల్లర్ అని అన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారిదిగా జర్నలిస్టులో పాత్ర అద్వితీయమని పేర్కొన్నారు. జర్నలిస్టులను గౌరవించుకోవడం సమాజ విధి అని అన్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు అధ్యక్షులు పిఎస్టీలు మాట్లాడుతూ బీసీ సంఘం ఆధ్వర్యంలో చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కార్యక్రమాలు అభినందనీయమని తెలిపారు. బి సి ఏ ద్వారా అవార్డులను అందజేశారని మంచి మార్గంలో పయనించే వారిని ప్రోత్సహించడంలో బీసీ సంఘం ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు గాదే గిరిధర్ రావు, అధ్యక్షులు వైయస్ కరుణాకర్ ప్రధాన కార్యదర్శి పసుపులేటి,శివప్రసాద్, కోశాధికారి అవిరినేని శ్రీపతిరావు, బీసీ సంఘం నాయకులు కురేళ్ల కృష్ణమాచారి, చొల్లేటి భాస్కరాచారి, రాసమల్ల నాగయ్య, సిరందాసు జగదీశ్వర్, నక్క వెంకటనారాయణ, బ్రహ్మాచారి, అంజయ్య, చీత్రియాల శ్రీనివాస్ , లయన్ పగిడిమర్రి శ్రీనివాస్, రామకృష్ణ చారి, కృష్ణజర్నలిస్టులు ఎవరు పాల్గొంటే వాళ్లు పత్రికలు వాళ్ళ పేర్లు రాసుకోగలరు జర్నలిస్టులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ట్రాఫిక్ చక్రబంధంలో రాయపట్నం రోడ్డు



ఇబ్బందులు పడుతున్న వాహనదారులు...........

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

రహదారిని వెడల్పు చేయాలని కోరుతున్న ప్రజలు

మధిర నియోజకవర్గ ముఖ్య పట్టణమైన మధిరలో ప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా మధిర పట్టణం మాత్రం విస్తరణ జరగటం లేదు. రోజురోజుకీ పట్టణంలో జనాభా పెరుగుతున్న దానికి తగ్గట్టు మౌలిక వసతులు ఏర్పాటు కావడం లేదు. అనేక సంవత్సరాలుగా మధిర పట్టణం లోని అంబేద్కర్ సెంటర్ సమీపంలో ఉన్న రాయపట్నం రోడ్ ఇరుకుగా ఉంది. రాయపట్నం సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ప్రజలు, వాహనాలు వెళ్లాలంటే ఎన్నో ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉంది. రహదారి ఇరుకుగా ఉండటంతో పాటు రహదారికి ఇరుపక్కల దుకాణాలు ఉన్నాయి. దుకాణాల వద్దకు వివిధ రకాల సరుకులు ప్రజలు ద్విచక్ర వాహనాలు కారులపై వస్తున్నారు. వాహనాలు నిలుపుదల చేసేందుకు స్థలం లేకపోవడంతో షాపుల్లో పని అయ్యేంతవరకు రహదారిపైనే వాహనాలు నిలపాల్సిన పరిస్థితి ఉంది. దీంతో ఎదురెదురుగా వాహనాలు వెళ్లేందుకు సరిపడా రహదారి లేకపోవడంతో ప్రజలు రాకపోకలు కొనసాగించేందుకు ఇబ్బందులు పడుతున్నాయి. ఒక్కొక్కసారి వాహనదారులకి ప్రజలకు తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంటుంది. ఈ రహదారిని అంబేద్కర్ సెంటర్ నుండి శివాలయం మీదుగా వైరా నదిపై బ్రిడ్జి నిర్మించి మడుపల్లి వరకు వెడల్పు చేస్తూ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇటీవల నిధులు మంజూరు చేశారు. ఈ పనులు పూర్తయితే మధిర పట్టణంలో ట్రాఫిక్ ప్రధాన సమస్య తొలగిపోతుంది. అంతేకాకుండా మధిర పట్టణం విస్తరణ కొనసాగుతుంది. ఈ రహదారిని వెడల్పు చేయటం వల్ల ఐదు శాతం మందికి మాత్రమే అతి స్వల్ప నష్టం జరుగుతుంది. రహదారి విస్తరణ తర్వాత రహదారికి ఇరుపక్కల ఉన్న దుకాణాలకు భారీ డిమాండ్ వచ్చి ఆస్తులు విలువ పెరిగి పోతుంది. మధిర మున్సిపాలిటీలో మేజర్ పంచాయతీగా ఉన్న మడుపల్లి అభివృద్ధి సాధించడంతో పాటు శివాలయం వద్ద బ్రిడ్జి నిర్మించడం వల్ల శివాలయం పుణ్యక్షేత్రంకి అదనపు ఆకర్షణ వస్తుంది. అంతేకాకుండా దశాబ్దాల క్రితం నిర్మించిన రాయపట్నం బ్రిడ్జిపై ట్రాఫిక్ తగ్గుతుంది. ఆంధ్రప్రదేశ్ లోని ప్రముఖ పుణ్యక్షేత్ర మైన పెనుగంచిప్రోలు తిరుపతమ్మ తల్లి పుణ్యక్షేత్రానికి వెళ్లేందుకు ఈ రహదారి ఉపయోగపడుతుంది. మధిర అభివృద్ధికి బాటలు వేసేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తో అన్ని రాజకీయ పార్టీ చేతులు కలిపి మధిర అభివృద్ధిలో పాలుపంచుకోవాల్సిందిగా పట్టణ ప్రజల కోరుతున్నారు.

# గరికపాటి సుమంత్ కి ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు



ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల గ్రామానికి చెందిన గరికపాటి సురేష్ కుమారుడు సుమంత్ ఇటీవల ప్రకటించిన బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన విషయం తెలుసుకొని పి జి టీ ఏ ఆధ్వర్యంలో సుమంత్ ని అభినందించి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోట లోకేష్ పి జి టీ ఏ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు మేకల రమేష్ గ్రామీణ వైద్యులు మరియు కాంగ్రెస్ పార్టీ ఎర్రుపాలెం మండల సోషల్ మీడియా ఇంచార్జి,పొట్ట పింజర చిట్టి బాబు టీ జి పి ఏ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిళ్ళ పాటి బాబురావు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గద్దల శ్రీనివాసరావు టీ ఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు గుండ్ల రత్నబాబు పొంగులేటి శ్రీనన్న సైన్యం ఎర్రుపాలెం మండల అధ్యక్షులు, గొల్లమందల శ్రీనివాసరావు టీ జి పి ఏఖమ్మం జిల్లా అధ్యక్షులు దర్శి కిరణ్ టీ జి పి ఏ మధిర మండల ప్రధాన కార్యదర్శి,పుష్పరాజు కొత్తపల్లి బాబురావు తదితరులు పాల్గొని సుమంత్ ను అభినందించడం జరిగింది.

# పాలస్తీనాపై ఇజ్రాయిల్ దురాక్రమణను ఖండిస్తూ

సి పి ఐయం ఎల్ మాస్లైన్ సంఘీభావం.......

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు




పాలస్తీనా పై ఇజ్రాయిల్ దురాక్రమణను, మారణ హోమాన్ని ఖం డించాలని స్వతంత్ర పాలస్తీనా హక్కుకు మద్దతు ఇవ్వండని,పాలస్థిన ప్రజలకు మద్దతుగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో వైరాలో సంఘీభావ కార్యక్రమాన్నిశనివారం నిర్వహించడం జరిగింది. సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు సి వై పుల్లయ్య మాట్లాడుతూ,1948 నుండి నేడు తీవ్ర స్థాయిలో ఇజ్రాయిల్ పాలకుల దురాక్రమణ హత్యాకాండలకు లోనవుతుందని ఇజ్రాయిల్ చర్యలు భయంకరమైనవనీ జాజా పై యంత్రాయన పంపుతాడు జరుగుతుందని విమర్శించారు. ఈజిప్ట్ కు తప్పించుకునే అవకాశం ఉన్న సరిహద్దునగరం రఫాకు పాలస్తిన ప్రజలు వలస పోతున్నారని,దాదా 15 లక్షల మంది ప్రజలు రఫా నగరంలో చేరారని, కానీ ఇజ్రాయిల్ బాంబు దాడి వల్ల ఆ నగరం శిథిలాల కుప్పలుగా చేయబడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మందులు తాగునీరు కూడా అందుబాటులో లేవని రహ ద్వారా లేదా మరి ఏదైనా మార్గం ద్వారా కాకలోకి మానవత సహాయాన్ని ప్రవేశించడానికి ఇజ్రాయిల్ తీవ్రంగా నియంత్రిస్తోందని ఆయన అన్నారు. యూఎస్ మరియు ఇతర పశ్చిమ సామ్రాజ్యవాద శక్తులు ఇజ్రాయ్లుకు మద్దతు ఇవ్వడం మానేయాలని,జియోనిస్టు ఇజ్రాయిల్ తో భారత ప్రభుత్వం అన్ని సంబంధాలు తెంచు కోవాలని,పాలస్తీనా పై అన్ని దాడులను ఇజ్రాయిల్ వెంటనే ఆపాలని, ఇజ్రాయిల్ వెంటనే అన్ని సాయుధ బలగాలను వెనకకు తీసుకోవాలని డిమాండ్ఆయన చేశారు. రఫా మరియు మిగిలిన గాజా పాలసీమలో మానవత సహాయాన్ని అనుమతిం చాలని, గాజా యొక్క బహుళ సంవత్సరాల పునర్నిర్మాణ కోసం యుఎన్ ప్రణాళికను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు సీవై పుల్లయ్య, పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి కె అర్జునరావు, పి వై ఎల్ జిల్లా కార్యదర్శి ఎన్ వి రాకేష్, కె నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కళావేదిక తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా పోతుగంటి వీరాచారి





ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: శ్రీ శ్రీ కళా వేదిక తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా

తెలంగాణలోని సూర్యాపేట జిల్లా సూర్యాపేట పట్టణానికి చెందిన కవి,రచయిత, సామాజిక కార్యకర్త డా.పోతుగంటి వీరాచారిని అంతర్జాతీయ చైర్మన్,బోయ భీమన్న అవార్డు గ్రహీత డాక్టర్ కత్తి మంద ప్రతాప్, నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ శ్రీ కళా వేదిక తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన అంతర్జాతీయ చైర్మన్, డాక్టర్ కత్తిమండ ప్రతాప్ కి, అంతర్జాతీయ కన్వీనర్ సమన్వయకర్త కొల్లి రమావతి కి, జాతీయ అధ్యక్షురాలు జి.ఈశ్వరీ భూషణం, చిట్టే లలిత, డాక్టర్ పార్థసారథి, విజయ బాబు, భాగ్యలక్ష్మిలకు 136వ శతాధికా కవి సమ్మేళనానికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన పెద్దలందరికీ, నూక సంపత్ ,సూర్యాపేట జిల్లా కార్యవర్గానికి, శ్రీశ్రీ కళావేదిక కుటుంబ సభ్యులందరికీ డా. పోతగంటి వీరాచారి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర కార్యదర్శిగా నా వంతు బాధ్యత నిర్వహిస్తానని తెలిపారు.

# మానసిక స్థితిసరిగాలేని మహిళకువైద్యసహాయం,ఆహారంఅందించి.. దాతృత్వంచాటుకున్నశాంతినగర్,ఎస్ఐ,సంతోష్...



ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రమైన శాంతినగర్ లో మానసిక స్థితి సరిగా లేకుండా ఉన్నమహిళకు వైద్య సహాయం,ఆహారం అందించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించి, తనదాతృత్వాన్నిశాంతినగర్ ఎస్ఐ సంతోష్ చాటుకున్నారు.

వివరాల్లోకివెళితే,కలుకుంట్ల గ్రామానికి చెందిన సవారి భార్యఅంజనమ్మ (50) మానసిక స్థితి సరిగా లేక శాంతినగర్ లోని మీసేవ సెంటర్ సమీపంలో ఆకలితో సృహతప్పిపడిఉండటాన్నిశాంతినగర్,పోలీసులుగుర్తించి,ఎస్ఐ,సంతోష్ ఆదేశాలమేరకుస్థానిక వైద్యులతోప్రధమచికిత్స నిర్వహించి,ఆహారం అందించి కోలుకునేలా చేశారు. వారి కుటుంబ సభ్యులవివరాలుతెలుసుకొనివారిరక్తసంబంధీకులను పిలిపించికౌన్సిల్ నిర్వహించి, ఆమెను వారికి అప్పజెప్పారు.మండల ప్రజలు, పట్టణ ప్రజలుఈవిషయంగురించి శాంతినగర్,పోలీసుల సేవలను కొనియాడారు.

# కెచ్చలరంగయ్య, గోకినేపల్లి వెంకటేశ్వరరావులను విడుదల చేయాలి

సి వై పుల్లయ్య.......

ప్రజా గొంతుక న్యూస్/ ప్రతినిధి.ఇరుగు పుల్లారావు



సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ పిలుపుమేరకు గాజాలో పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దాడి జాతి నిర్మూలనకు వ్యతిరేకంగాదేశవ్యాప్తంగా నిరసనలో భాగంగా శనివారం హైదరాబాదులో రాజభవన్ వద్ద శాంతియుతంగా నిరసన తెలియజేయటానికి వెళ్లినసిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కెచ్చల రంగయ్య గో కి నేపల్లి వెంకటేశ్వరరావు, మరికొంత మంది కార్యకర్తలనుఅరెస్ట్ చేసి హైదరాబాద్ లో వేర్వేరు పోలీస్ స్టేషన్లలో ఉంచారన్నారు.ఆ అక్రమంగా నిర్బంధించి నల్లకుంట పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారనీ సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు, సి వై పుల్లయ్య, గుర్రం అచ్చయ్య, జి రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కనుక వారిని వెంటనే విడుదల చేయాలని జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు, సి వై పుల్లయ్య, జి రామయ్య, గుర్రం అచ్చయ్య డిమాండ్ చేశారు.ఒక వైపు ప్రజాస్వామ్యనికి ప్రాధాన్యత నిస్తామని చెప్పి, మరోవైపు అరెస్టులు చేయడం తగదన్నారు.

# రవీంద్రభారతిలో జరిగే మాదిగ

## దండోరా రజతోత్సవాలకు తరలిరండి

ప్రజా గొంతుక న్యూస్ /యాదాద్రి

ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు భారత తొలి ప్రధాని సమ సమాజ స్థాపనకై కృషిచేసిన కృషిపలుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లు అర్పించి దండోరా రే ఉత్సవాల కు కరపత్రాన్ని రిలీజ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కుమ్మరి కుంట్ల .గణేష్ మాట్లాడుతూ చాటింపులకు పెళ్లిళ్లకు చావులకు ఫలితం పరిమితమైన మాదిగ హక్కుల ఉద్యమం మొదలైన నుండి 30 సంవత్సరాలు రజతోత్సవాలు జరుపుకుంటున్న నా మాదిగ జాతి శబ్దం నా డబ్బుకు ఘనమైనటువంటి రజతోత్సవాలు జరుపుకోవడానికి ప్రతి పల్లె నుండి ఢిల్లీ వరకు 30 వసంతాలు 7 జులై 19 94 పూర్తి చేసుకున్న మన మహా శబ్దం డప్పుకు మాదిగ కులంలో పుట్టిన ప్రతి ఒక్కరి బాధ్యతగా జులై 7న దండోరా పుట్టిన సంబరాలను అంబరాలకు తాకేటట్లుగా ప్రతి మాదిగ ఇంట్లో పండుగ జరపాలి పదునైన ఆరే పని, కత్తి ,పాంర్రాయి ,పని గూటం ,తోలు, లంద మన వృత్తిలో భాగమైన ప్రతి పనిముట్టును జూలై 7 తారీఖున గుర్తుచేసుకొని ఘనంగా సత్కరించుకుందాము ఆత్మకూరు మండలం నుండి వేలాదిగా రాజతోత్సవాలకు తరలిరావాలని కుమ్మరి కుంట్ల గణేష్ గారు మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వస్తుపుల స్వామి, మాదిగ ఆత్మకూరు మండల ఇంచార్జ్ మేడి శ్రీనివాస్ ,మాదిగ మాజీ మండల అధ్యక్షుడు పంది రవీందర్ ,మాదిగ సంఘ పాక స్వామి,మాదిగ ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షుడు కదిరే నవీన్, మాదిగ మండల నాయకులు వస్తువుల ఎల్లయ్య ,మాదిగ మేడి చంద్రయ్య, మాదిగ మేడి బాలకృష్ణ, మాదిగ కదిరే దశరథ, మాదిగ గట్టు శంకర్ ,మాదిగ మేడి నర్సింగరావు, మాదిగ కొమ్ము ముత్తయ్య మాదిగ తదిరులు పాల్గొన్నారు





# బడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్

## సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం సంగ్రామంలో దేశ స్వతంత్రం కోసం పోరాడిన మహా మేధావి అని గుర్తు చేశారు. పార్లమెంటు సభ్యుడుగా కేంద్ర మంత్రిగా దేశ ప్రజలకు విశేషమైన సేవలు అందించిన గొప్ప రాజకీయవేత్త అని కొనియాడారు. అస్పృశ్యత అంటరానితనం వ్యతిరేకంగా కులరహిత సమాజం కోసం బడుగుల పక్షాన పోరాడిన సామాజికవేత్త అని గుర్తు చేశారు ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అలాంటి మహనీయుని వర్ధంతిని ప్రభుత్వాలు అధికారికంగా ఘనంగా నివాళులర్పించడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, బానోతు జానీ నాయక్, సూర్యాపేట రియల్ ఎస్టేట్ పట్టణ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకన్న, సారగండ్ల కోటేష్, పట్టేటి కిరణ్, పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి, ఆకుల మారయ్య గౌడ్, అయిత గాని మల్లయ్య గౌడ్, ఖమ్మం పాటీ అంజయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# ఎంబ్రాయిడింగ్ ఉచిత శిక్షణ సర్టిఫికెట్లు పంపిణీ చేసిన డి. హర్ష రఘురామ్

## మహిళా సంఘాలకు 20 రోజుల ఉచిత శిక్షణ కల్పించిన నాబార్డ్ సంస్థ

## కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ఉచిత శిక్షణ నాబార్డ్ సంస్థ (డ్వాక్రా గ్రూప్స్) మహిళా సంఘాలకు ఉచిత శిక్షణ

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జూలై 06 (చిక్కిరి శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ఉచిత శిక్షణ సర్టిఫికెట్లు పెద్దపులినాగారం గ్రామంలో నాబార్డ్ సంస్థ రంగారెడ్డి జిల్లా డెవలప్మెంట్ మేనేజర్ డి హర్ష రఘురాం పంపిణీ చేశారులి

06 జూలై 2024 శనివారం రోజున మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామ పంచాయితీ కార్యాలయం రెండవ అంతస్తులు(డ్వాక్రా గ్రూప్ )స్వయం సహక సంఘాల మహిళలకు నాబార్డ్ సంస్థ సహకారంతో సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో 20 రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరిగింది తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు క్రాంతి మేడం మాట్లాడుతు ఈ ఉచిత శిక్షణ శిబిరాలను(డోక్రాగ్రూప్ )స్వయం సహక సంఘాల మహిళలు 20 రోజులపాటు జరిగిన ఈ శిక్షణ శిబిరంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కృషితో బాగా నేర్చుకున్నారని మహిళలను మెచ్చుకున్నారు 30 మంది మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో...సొసైటీ ఫర్ ఎకనామికల్ డెవలప్మెంట్ ట్రెజరర్ రమేష్ రంగారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ షేక్ హాజీ బాబా. కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ట్రైనింగ్ మాస్టర్ సబిత పెద్దపులినాగారం గ్రామ మాజీ సర్పంచ్ బండారి లావణ్య లింగం ముదిరాజ్. గ్రామస్వయం సహక సంఘాల సభ్యులు పాల్గొని కార్యక్రమాన్నివిజయవంతంగా జరుపుకున్నారు.







# బిఆర్ఎస్వి నాయకుల అరెస్ట్ కు నిరసనగా దిష్టి బొమ్మ దగ్ధం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

ఎన్నికల్లో హామీ ఇచ్చిన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ను విడుదల చేయాలని బిఆర్ఎస్వి నాయకులు డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో నిన్న చేపట్టిన టి జి పి ఎస్ పి ముట్టడికి తరలివెళుతున్న బిఆర్ఎస్వి నాయకులను అరెస్ట్ చేసినందుకు నిరసన గా చౌటుప్పల్ లో బిఆర్ఎస్వి నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్గం చేశారు. బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నిన్న అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేసి నిరుద్యోగులకు నోటిఫికేషన్ జాబ్ క్యాలెండరు ను విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు.



# యువతకు ఉపాధి మా మొదటి ప్రాధాన్యత



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని తెలంగాణ పారిశ్రామిక ఫెడరేషన్ సభ్యులకు సూచించినమునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. వారిని ( హైదరాబాదులోని నివాసంలో ) కలిసిన తెలంగాణ పారిశ్రామిక ఫెడరేషన్ (టిఐఎఫ్) సభ్యులు... నియోజకవర్గంలోని చౌటుప్పల్ పరిసర ప్రాంతాల్లో ఉన్న పరిశ్రమలలో, కొత్తగా నిర్మించబోయే పరిశ్రమలలో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని టిఫ్ సభ్యులను కోరారు.. త్వరలోనే నియోజకవర్గానికి డిఫెన్స్ పరిశ్రమలు రాబోతున్నాయని, డిఫెన్స్ పరిశ్రమలలో కూడా స్థానిక యువతకు భారీగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని చెప్పారు.. స్థానిక పరిశ్రమలకు అవసరమయ్యే విధంగా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాల ద్వారా శిక్షణ ఇచ్చి యువతలో స్కిల్స్ పెంపొందిస్తామన్నారు... చౌటుప్పల్ పరిసర ప్రాంతంలో ఎక్కువ సంఖ్యలో పరిశ్రమలు తీసుకురాబోతున్నామని , స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఇప్పటికే ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో సమీక్ష నిర్వహించామని గుర్తు చేశారు... ఉపాధి లేకపోవడం వల్ల గ్రామాల్లో యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి జీవితాలను ఆగమాగం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు... యువతకు సరైన శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించి ఉత్పాదకత లో భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో ముందుకు సాగుతున్నామన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నీ కలిసిన వారిలో తెలంగాణ పారిశ్రామిక ఫెడరేషన్ అధ్యక్షుడు సుధీర్ రెడ్డి, ఇతర సభ్యులు ఉన్నారు.

# బాధ్యతల అధికార వేడుకలో

# పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

# వెన్ రెడ్డి రాజు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల పట్టణ కేంద్రంలోని హనుమాన్ నగర్ లో ఉన్నఅన్న మెమోరియల్ హైస్కూల్ సిబిఎస్ఈ లో

బాధ్యతల అధికార వేడుక ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు. వారి చేతులమీదుగా జ్యోతి ప్రజ్వలన వెలిగించడం జరిగినది.వారు మాట్లాడుతూ క్లాస్ లో టీచర్ లేనప్పుడు ఒక స్టూడెంట్ లీడర్ గా వ్యవహరించి మిగతా స్టూడెంట్స్ ని ఎలా గాడిలో పెట్టాలి.అల్లరి చేయకుండా క్రమశిక్షణతో ఉండే విధంగా చూసుకునే బాధ్యత లీడర్ అనే వ్యక్తి తీసుకుని అన్ని తానై వ్యవహరించాలి అప్పుడే ఆ పాఠశాలకి అనుకున్న ర్యాంకు సాధించడం జరుగుతున్నది అన్నారు.చదువుతోపాటు క్రమశిక్షణ, వ్యవహార శైలి, నైపుణ్యత కలిగి ఉంటే

ఆ పాఠశాల మంచి ర్యాంకు సాధిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కాంశెట్టి శైలజ భాస్కర్, స్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ చిన్నపరెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఐ ఐ ఐ టీ మణిపూర్ కీ ఎంపికైన టైం స్కూల్ విద్యార్థిని



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి//షేక్ షాకీర్// హాలియా// నల్లగొండ జిల్లా//

ఐ ఐఐ టి ఫలితాలలో నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా పట్టణములోని టైం స్కూల్ విద్యార్థిని జటావత్ భాగ్యలక్ష్మి తండ్రి: బద్దు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి తెలిపారు ఇట్టి ర్యాంకును సాధించిన విద్యార్థినిని అభినందించిన పాఠశాల డైరెక్టర్ మంద నరేందర్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం.పాల్గొన్నారు

# స్వతంత్ర సమరయోధుడికి ఘన నివాళి

## బాబు జగ్జీవన్ రావు వర్ధంతి సందర్భంగా సరూర్ నగర్ దేప భాస్కర్ రెడ్డి ఘన నివాళి



ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 06 (చిక్కిరి శ్రీకాంత్)

మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ డివిజన్ లోని ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి మరియు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు డివిజన్ అధ్యక్షులు ఎన్ఎస్ యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



## డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాన్ని మన మోదీ నెరవేర్చారు

### - శ్రీరాములు అందెల



డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకల్లో పాల్గొన్న శ్రీరాములు అందెల

అమ్మ పేరున ఒక మొక్కను నాటిన శ్రీరాములు అందెల

ప్రజాగొంతుక//ప్రతినిధి//మహేశ్వరం//జులై 6 (చిక్కిరి శ్రీకాంత్)




రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి లినరేంద్ర మోదీ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా అమ్మ పేరున ఒక మొక్క నాటే కార్యక్రమం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మహేశ్వరం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీరాములు గారు కార్యాలయ ఆవరణలో అమ్మ పేరున మొక్కను నాటారు.. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారు కలలుగన్న ప్రతి ఒక్క ఆశయాన్ని నెరవేస్తున్నటువంటి మన ప్రియతమ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ కి ధన్యవాదాలు తెలిపారు, అదేవిధంగా మోదీ పిలుపుమేరకు యావత్ దేశం మొత్తం సంఘటితమై పర్యావరణ పరిరక్షణ లో భాగంగా మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమంలో విధిగా ప్రతి ఒక్కరము ఒక మొక్కను నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట రెడ్డి, బడంగ్పేట్ మాజీ సర్పంచ్ నడికుడి యాదగిరి, మాజీ అధ్యక్షులు నిమ్మల శ్రీకాంత్ గౌడ్, ఏనుగు రాంరెడ్డి, తోట ప్రతాపరెడ్డి, నిమ్మల రవికాంత్ గౌడ్, రవి గౌడ్, జెనిగే శ్రీశైలం, నర్సింగ్ యాదవ్, కొండల్ యాదవ్, కృష్ణ యాదవ్, కుమార్ చారి, నిష్కాంత్ రెడ్డి, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 38వర్ధంతి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//నాగార్జున సాగర్ నియోజక వర్గం//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించటం జరిగినది,ఈ కార్యక్రమంలో ప్రసాద్ ,తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి,ఈర్ల రామకృష్ణ,ఆదాసు విక్రమ్,గడ్డంపల్లి వినయ్ రెడ్డి, రవికుమార్,తదితరులు పాల్గొన్నారు

## సంఘసంస్కర్త,స్వతంత్ర సమరయోధుడు డా"బాబు జగ్జీవన్ రామ్

## 38 వర్ధంతి వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్లగొండ జిల్లా//నాగార్జున సాగర్ నియోజక వర్గం// నిడమనూరు//

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు మండల కేంద్రంలో సంఘసంస్కర్త, స్వతంత్ర సమరయోధుడు డా"బాబు జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతిని దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ చిన్న మాదిగ,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మంద తిరుపతయ్య , సిఐటియు మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్య,దళిత సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు లింగాల ప్రభాకర్, పగిడిమర్రి ఎల్లయ్య,జోగు నర్సింహా,బొజ్జ రాములు,సైదులు తదితరులు పాల్గొన్నారు

## ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా దీర్ఘకాలిక రుణాలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



102 వ అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆవరణములో సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి సహకార పతావిష్కరణ గావించారు అనంతరం ఎస్ లింగోటం గ్రామానికి చెందిన ఆకుల రవికుమార్ అనే రైతుకు మంజూరైన కోళ్ల ఫాం లోన్ 12 లక్షల 50 వేల రూపాయల చెక్కును అందజేశారు. సంఘం ద్వారా కోళ్ల ఫాం,ట్రాక్టర్స్,హార్వెస్టర్స్ డైరీ ఫామ్ వంటి వాటికి దీర్ఘకాలిక రుణాలు ఇస్తున్నాం. కావలసిన రైతులు సంఘ కార్యాలయంలో సంప్రదించాలని తెలియజేశారు. రైతులకు అవసరమైన అన్ని రకాల రసాయనిక ఎరువులు, చౌటుప్పల మరియు ఎస్ లింగోటం సొసైటీలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు పబ్బతి వెంకటేశం దుబ్బాక శశిధర్ రెడ్డి,దొడ్డి శ్రీశైలం, దౌడి బాలరాజు,గుండెబోయిన రూపమ్మ మల్లయ్య సంఘ కార్యదర్శి వై రమేష్ తదితరులు పాల్గొన్నారు

## జయభూమి వెంచర్ కాలనీ కి విద్యుత్

## సౌకర్యాన్ని కల్పించిన మున్సిపల్ చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డు

జయభూమి వెంచర్ కాలనీ ప్రజలకు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగినది.ఆ కాలనీ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిషన్ ఏఈ సతీష్, కాలనీ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,బూర్గుల కృష్ణారెడ్డి, బొంగు గోపాల్ తదితర కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతిని నిర్వహించారు బిజెపి దళిత మోర్చా మండల అధ్యక్షులు ఆల్మాస్పేట గౌతమ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత గౌరవనీయమైన దళిత నాయకులలో ఒకరైన అతను 1971 భారత్ పాకిస్థాన్ యుద్ధంలో భారత రక్షణ మంత్రిగా పనిచేశారని,బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలలో జగ్జీవన్ రామ్ ఉత్సాహంగా పాల్గొనేవారని గుర్తు చేశారు. సామాజిక సమానత్వం పై అందరినీ చైతన్య పరిచేందుకు 1934లో ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్,అఖిల్ భారతీయ మహాసభలకు పునాది వేశారని తెలిపారు.దేశంలో హరిత విప్లవం సక్సెస్ చేయడంలో జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారని అలాగే జనతా పార్టీలో ప్రభుత్వంలో 1977 నుంచి 1979 వరకు ఉప ప్రధానమంత్రి గా పనిచేశారన్నారు ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్,చౌటుప్పల మండల అధ్యక్షులు చినుకని మల్లేశం, చౌటుప్పల పట్టణ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి గుజ్జుల సురేందర్ రెడ్డి ఉబ్బు బుచ్చయ్య కౌన్సిలర్ శ్రీధర్ బాబు,ఉడుగు వెంకటేష్ గౌడ్ కట్ట కృష్ణ పాలకూర్ల జంగయ్య బోయ సంజీవ కదివేరు పాండు తదితరులు పాల్గొన్నారు

## తాజా మాజీ ప్రజా ప్రతినిధులను ఘనంగా సన్మానించిన ముద్దసాని వెంకటేష్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్/యాదాద్రి ( ఆత్మకూరు )



ఆత్మకూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తా నివాస గృహంలో యువజన కాంగ్రెస్ మండల నాయకులు ముద్దసాని వెంకటేష్ గౌడ్ తాజా మాజీ జడ్పీటీసీ సభ్యులు కోడిత్యాల నరేందర్ గుప్తా ని , తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు సోలిపురం మల్లారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు , యువజన కాంగ్రెస్ , ఎన్ ఎస్ యూ ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## చదువు సారదు బలుపాలు మూరెడు

### కొన్ని పాఠశాలలో ఉపాధ్యాయుల పనితీరు

వలిగొండ జూలై 6 ప్రజా గొంతుక ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు నిజాయితీగా నిబద్ధతతో పనిచేస్తే ప్రైవేట్ స్కూళ్ల కన్న ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య లభించే అవకాశం ఉంది కానీ కొంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయుల వల్ల మొత్తం ఉపాధ్యాయులకే చెడ్డ పేరు వస్తుంది కొన్ని పాఠశాలలో . చదువు సారదు బలుపాలు.మూరెడు అనే విధంగా విద్య కొనసాగుతుంది నాలుగు ఐదు తరగతులు వచ్చిన విద్యార్థులకు అ ఆ లు ఏబిసిడిలు రాణి పరిస్థితి నెలకొన్నది మరి విద్యాశాఖ. పై అధికారులు పర్యవేక్షణ ఏమైంది అందుకే కొంతమంది ఉపాధ్యాయుల వలన విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇవన్నీ మారాలంటే విద్యాశాఖ అధికారులు ప్రభుత్వ ఉపాధ్యాయులు నిజాయితీగా నిబద్ధతతో సమయపాలన పాటించి స్కూలు వేళలో సెల్ ఫోన్లు మాట్లాడకపోవడం కొంతమేర తగ్గిస్తే ఉపాధ్యాయుల పట్ల నమ్మకం ఏర్పడుతుంది ఇప్పటికైనా ఉపాధ్యాయులు నిబద్ధతతో పనిచేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుచున్నారు




## తమిళనాడు రాష్ట్ర బీఎస్పీ అధ్యక్షుడి దారుణ హత్య

ప్రభుత్వమే బాధ్యత వహించాలి
దోషులను కఠినంగా శిక్షించాలి
బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని డిమాండ్
హైదరాబాద్ జూలై 6 ప్రజా గొంతుక డెస్క్



బహుజన్ సమాజ్ పార్టీ తమిళనాడు రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్మ్‌స్ట్రాంగ్ దారుణ హత్యకు గురయ్యారు. ఈ హత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలనీ బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు. పెరంబూర్‌లోని తన ఇంటి సమీపంలో కొందరు పార్టీ కార్యకర్తలతో ఆర్మ్‌స్ట్రాంగ్ మాట్లాడుతుండగా, ఆరుగురు దుండగులు దాడి చేశారు. ద్విచక్ర వాహనాలపై వచ్చిన దుండగులు పదునైన ఆయుధాలతో ఆర్మ్‌స్ట్రాంగ్‌ను నరికి చంపి పరారయ్యారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించినా, అప్పటికే ఆర్మ్‌స్ట్రాంగ్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గతేడాది ఆర్కాట్ సురేష్ అనే గ్యాంగ్‌స్టర్ హత్యకు ఆర్మ్‌స్ట్రాంగ్‌కు సంబంధం ఉందని, ప్రతీకార కోసమే హత్యే అయ్యుంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ఘటనను మేడి ప్రియదర్శిని తీవ్రంగా ఖండించారు. స్టాలిన్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని మండిపడ్డారు. హత్యపై స్పందించిన బీఎస్పీ అధినేత్రి మాయావతి, ఆర్మ్‌స్ట్రాంగ్‌ను దళితుల బలమైన గొంతుగా అభివర్ణించారు. దోషులను కఠినంగా శిక్షించాలని తమిళనాడు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో బిజెపి అధికారం లోకి వచ్చాక మత పరమైన, కుల వివక్షతో కూడిన హత్యలు పెరిగాయని, ప్రశ్నించే వారిపై దాడులు, ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ లపై, మహిళలపై దాడులు పెరిగాయన్నారు.ఇలాంటి ఘటనలు అణిచివేసి, నేరస్థులను శిక్షించాలని డిమాండ్ చేశారు. న్యాయ స్థానాలు కూడా ఇలాంటి ఘటనలు కేసులను వేగంగా విచారణ జరిపించలన్నారు.

## రిలే నిరాహారదీక్షకు సంఘీభావం తెలిపిన యడ్లపల్లి సంతోష్

ప్రజాగొంతుక న్యూస్ /ఖమ్మం



మూడు న్యాయ చట్టాలకు వ్యతిరేకంగా ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ముందు గత నాలుగు రోజులుగా చేస్తున్న రిలే నిరాహారదీక్షకు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ మరియు కమిటీ సభ్యులతో కలిసి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నరేంద్ర మోడీ ఈ దేశంలో ఉన్న స్వయం ప్రతిపత్తి గల సంస్థలను తన గుప్పిట పెట్టి భారత దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను నీరుగార్చుతున్నారు అని అన్నారు.ఇండియన్ పీనల్ కోడ్ పేరు మారుస్తూ భారతీయ న్యాయ సంహిత పేరు మార్చి ఇదిదో దేశ ప్రజలకు కొత్తగా న్యాయం చేస్తున్నాట్లు బీజేపీ నాయకులు వ్యవహరించడం సిగ్గు మాలిన చర్య అని అన్నారు.ఈ చట్టాలతో బాధితులకు న్యాయం జరిగే పరిస్థితి మరింత జటిలం కానుంది అని అన్నారు. దేశవ్యాప్తంగా న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహారదీక్షలకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందని అందులో భాగంగా జిల్లా యువజన కాంగ్రెస్ పక్షాన న్యాయవాదుల దీక్షకు మద్దతు తెలుపుతూ వారి పోరాటంకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బోడెపుడి రాజా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ చౌదరి ఖమ్మం అసెంబ్లీ అధ్యక్షులు కొండూరి హృదయ్ కిరణ్ అసెంబ్లీ వర్కింగ్ ప్రెసిడెంట్ యం.డి నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మీసేవ యాజమాన్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్



దోమ మండల పరిధిలో మీసేవ కేంద్రాలు ఉండి ఎలాంటి ప్రయోజనం లేదు

ప్రతినెల సదరం క్యాంపు స్లాట్లు బుక్ చేసుకోవడానికి ప్రజలు వస్తే వారు తమకు ఎలాంటి సంబంధం లేదన్నట్లు 11 గంటల మరియు 12 గంటలకు మీ సేవ కేంద్రాలు తెరుస్తున్నారు. దోమ మండల పరిధిలో చాలామంది అంగవైకల్యం కోల్పోయినట్టు వ్యక్తులు మరియు చెవుడు మూగ వారు ఎందరో ఉన్నారు.కానీ వారికి ప్రతి నెల మీసేవ కేంద్రాల చుట్టూ తిరిగి తిరిగి చెప్పులే అరిగిపోతున్నాయి . కానీ మీ సేవ కేంద్రాల యజమాన్యాలు ఒక్క స్లాట్ కూడా చేయడం లేదు దోమ మండల ఎమ్మార్వో పురుషోత్తం .మీసేవ కేంద్రాలను సందర్శించి మీసేవ యాజమాన్యం ప్రజలకు అందుబాటులో ప్రతి విషయంలోనూ అందుబాటులో ఉండాలని మరియు పరీక్షించండి దయచేసి..

## ప్రభుత్వ పాఠశాలల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అటెండర్, స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలి
ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు
ప్రజా గొంతుక న్యూస్ జమ్మికుంట టౌన్:-

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో శనివారం జమ్మికుంట పట్టణం లోని బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు మాట్లాడుతూ.. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి అధిక నిధులు కేటాయించి విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. కొన్ని పాఠశాల భవనాలు శిలావస్థకు చేరుకున్నాయని వాటికి నూతన భవనాలు నిర్మించాలని అన్నారు. మంచి నీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో ఫిల్టర్ వాటర్ ఏర్పాటు చేయాలని పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాద్యాయ, అటెండర్, స్కావెంజర్ మరియు పీటీ టిచర్ పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన మన ఊరు.. మన బడి.. పథకం ద్వారా సమస్యలను పరిష్కరించి ప్రతి పాఠశాలలో ఈ పథకం వర్తించేలా ప్రభుత్వ చుడాలని విష్ణు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఇల్లందుల శ్రీనాథ్, మొలుగూరి వినయ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఐబి.లో మాత శిశు హాస్పటల్ నిర్మాణానికి వారం రోజుల్లో అనుమతులు

దీని నిర్వహణలో అలసత్వం వహించవద్దు సిబ్బందికి హెచ్చరిక
ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు





ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల పట్టణం శనివారం ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాత శిశు హాస్పటల్ ని సందర్శించినారు మాతా శిశు ఆసుపత్రి భవనం నిర్మాణంకు వారంరోజుల్లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా వైద్యులు, పేషంట్లతో ఎమ్మెల్యే మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. . ఐబీ స్థలంలో మాతా, శిశు ఆసుపత్రి నిర్మాణంకు అనుమతి లభించిందని చెప్పారు. త్వరితగతిన భవనం నిర్మాణం జరిపించి ప్రస్తుతం మాతా, శిశు ఆసుపత్రి వల్ల మహిళలు పడుతున్న అవస్థలను తొలగిస్థానని భరోసా ఇచ్చారు. మాతా శిశు ఆసుపత్రిని గోదావరి తీరాన నిర్మించడం వల్లనే సమస్యలు తలెత్తుతున్నాయని ఆరోపించారు. ఆసుపత్రిలో రెండురోజుల క్రితం రాత్రి విద్యుత్ అంతరాయం కలగడం విచారకరమన్నారు. మరోసారి రోగులు ఇబ్బంది పడే పరిస్థితి తీసుకురావద్దని ఆసుపత్రి నిర్వహణ అధికారిని ఆదేశించారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఆసుపత్రి ఉద్యోగులు విధి నిర్వహణ లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. వైద్యులు, అన్ని విభాగాల సిబ్బంది, టెక్నీషియన్ లు సమయపాలన పాటించాలని ఆసుపత్రికి వచ్చే మాతా, శిశువులకు ఇబ్బందులు కలిగించవద్దని ఎమ్మెల్యే సూచించారు.

## సామాజిక శాస్త్రాలను లోతుగా అధ్యయనం చేయాలి




ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్:

ప్రభుత్వ డిగ్రీ కళాశాల జమ్మికుంటలో శనివారం రోజు ఫ్యాకల్టీ ఫోరం ఆధ్వర్యంలో సామాజిక శాస్త్రాల జ్ఞానశాస్త్రం అనే అంశంపై డాక్టర్ ఏ. మధుసూదన్ రెడ్డి అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల హనుమకొండ వారు విచ్చేసి ప్రసంగించారు.జ్ఞానం, పుట్టుక, స్వభావం పరిమితులు వాస్తవాలు విలువలకు మధ్య ఉండే వైరుధ్యాలు అలాగే సామాజిక శాస్త్రాల పాత్ర మొదలగు అంశాలపై మాట్లాడారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఫ్రెంచ్ విప్లవం ద్వారా సమాజానికి పరిచయం అయ్యాయని అన్నారు. సామాజిక శాస్త్రాలు విలువలకు ప్రాధాన్యం ఇస్తే సైన్స్ వాస్తవాలకు ప్రాధాన్యత ఇస్తుందని వారన్నారు. ఇవి ఎప్పుడు మారుతూ ఉంటాయని , అందుకే సామాజిక శాస్త్రాలను లోతుగా అధ్యయనం చేయవలసినటువంటి అవసరం ఉందని నొక్కి వక్కాణించారు. విద్యార్థులు, అధ్యాపకులు అడిగిన ప్రశ్నలకు వారు సమాధానాలు ఇచ్చారు. అనంతరం వ్యక్తుల్ని వారి జ్ఞానాన్ని సరుకుగా మార్చడం వెనుక ఉన్న రాజకీయ శక్తులు వాటి పరిణామాలపై చాలా చర్చ జరిగింది. ఈ సమావేశాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రాజశేఖర్ సామాజిక శాస్త్రాల ప్రాధాన్యత వివరిస్తూ ప్రారంభించారు. ఎడమ శ్రీనివాస్ రెడ్డి ఈనాటి వక్త మధుసూదన్ రెడ్డి సభకు పరిచయం చేశారు. ఈ సమావేశంలో స్టాఫ్ సెక్రటరీ డాక్టర్ రామమోహన్ రావు, అధ్యాపకులు బి.మహేందర్ రావు, డాక్టర్ టి.శ్రీలత, శ్రీమతి పి.డి. సుజాత, ఆర్. ఈశ్వరయ్య డాక్టర్ వి. స్వరూప రాణి, పి.శ్రీనివాస్ రెడ్డి ఎల్ రవీందర్, డాక్టర్ రవి ప్రకాష్ ,డాక్టర్ సుష్మ, సాయి, ప్రశాంత్ ,అరుణ్ నాన్ టీచింగ్ స్టాఫ్ తిరుపతి, రఘు, ప్రశాంతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## కుంట్లగూడెం చేనేత సహాకార సంఘం లో వాటా దనము కల్పించండి



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చేనేత పనిచేస్తూ చేనేత వృత్తి పై ఆధారపడి చేనేత నే నమ్ముకున్న చేనేత కార్మికులకు చేనేత సహకార సంఘంలో వాటాదనం కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం,,కుంట్ల గూడెంలో గత 20,25 సంవత్సరాల నుండి చేనేత వృత్తిని నమ్ముకొని చేనేత పనిమీద ఆధారపడి ఉన్నాము.గత తెలంగాణ ప్రభుత్వము ప్రవేశపెట్టిన త్రిఫ్ట్ స్కీం చేనేత మిత్ర స్కీములో కూడా మేము లబ్ధి పొందినాము దయచేసి మా యొక్క కార్మికుల కష్టాలను అర్థం చేసుకొని కుంట్ల గూడెం చేనేత సహకార సంఘంలో వాటా దనము కల్పించాలని కుంట్లగూడెం చెనేత సహాకార సంఘం పర్సన్ ఇంచార్జ్ ను చేనేత కార్మికులు కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చేనేత కార్మికులు ఈపూరి శేఖర్ గుండు ధనంజయ,దోర్నాల శ్రీశైలం,గుండు భాలరత్నం కర్నాటీ గిరి బాబు కస్తూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ను విడుదల చేయాలి

/బిఆర్ఎస్వి నాయకుల డిమాండ్
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో నిన్న చేపట్టిన టి జి పి ఎస్ సి ముట్టడికి తరలివెళు తున్న బిఅర్ఎస్వి నాయకులను అరెస్ట్ చేసినందుకు నిరసన గా చౌటుప్పల్ లో బిఆర్ఎస్వి నాయకులు జెట్టి శివ ఆద్వర్యం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బిఆర్ఎస్వి నాయకులు జెట్టి శివ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నిన్న అరెస్ట్ చేసిన వారిని వెంటనే విడుదల చేసి నిరుద్యోగులకు నోటిఫికేషన్ జాబ్ క్యాలెండరు ను విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్రయమంలో బిఅర్ఎస్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి బండ్ల శ్రీకాంత్, చౌటుప్పల్ పట్టణ యూత్ మున్న భాయ్, ఎపిపి ఫౌండేషన్ చైర్మన్ దుబ్బాక ఆకాశ్ రెడ్డి, దోర్నాల నరేష్,ఎండి ఫారన్ ,ఇమ్మిడి ఈశ్వర్ , విజయ్కుమార్ ,అరిగె భువనేశ్వర్ , బల్లెం సుఖేందర్, రాకెష్, అత్తు , గుండమల్లా ప్రభు , నిలిగొండ గోపి , జెట్టి నవీన్ , పంబాల విష్ణు ,కొంకా శ్రీసాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక

ఆదివారం07 జులై2024

## శ్రీ రామానంద స్వామి ఆశ్రమాన్ని కూల్చేసిన దుండగులను శిక్షించాలి :





ఆశ్రమ అధ్యక్షులు ఉయ్యాల లచ్చయ్య.

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: మండలం యండ్లపల్లి గ్రామ రెవిన్యూ శివారు సర్వే నెం.361 లోని 20 గుంటల భూమిలో 1982లో శ్రీ రామానంద స్వామి ఆశ్రమాన్ని నిర్మించారు. అదే గ్రామానికి చెందిన కొందరు దుండగులు ఆ ఆశ్రమాన్ని కూల్చివేశారు. గత 40 సంవత్సరాల క్రితం స్వామిజీ ఆ గ్రామంలో నివసించి ప్రజలకు ఆధ్యాత్మిక బోధనలు, ధర్మ సందేహాలు తీర్చేవారు. ఆయన అనంతరం కూడా ఈ ఆశ్రమములో శ్రీ రామానంద స్వామి ఆశ్రమ ట్రస్టు సభ్యులు, స్వామీజి భక్త బృందం గత 24 సంవత్సరాలుగా నిరాటంకంగా శ్రీ రామానంద స్వామి ఆశ్రమములో గీతా పారయణములు, లలిత సహస్రనామాలు, హనుమాన్ చాలీసా మొదలగు పారాయణాలు, భజనలు, భారతీయ సనాతన ధర్మ పరిరక్షణ ఆధ్యాత్మిక భోధనలు, సాంప్రదాయ వేడుకలతో పాటు ప్రతి హిందూ పండుగ పర్వదినములలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఆశ్రమ అధ్యక్షులు ఉయ్యాల లక్ష్మయ్య తెలిపారు. ఈ ఆశ్రమానికి సంబంధించిన 20 గంటల భూమిని 1982 వ సంవత్సరంలో గుండా జగన్నాథం అనే యండ్లపల్లి గ్రామస్తుడు ఆశ్రమాన్ని నిర్మించడానికి 20 గుంటల స్థలాన్ని విరాళంగా ఇవ్వడం జరిగింది. ఆయనకు ఇద్దరు భార్యలు రెండవ భార్య కూతురు గుండా అనంతలక్ష్మి, గుండా సోమేష్ లు ఆ 20 గుండల భూమా మా నాన్నగారికి చెందిన ఆస్తి అంటూ మా భూమి మాకు కావాలని ఆ స్థలంలో నిర్మించిన ఆశ్రమంలోని ఆలయాన్ని పలుమార్లు ధ్వంసం చేశారని గ్రామస్తులు తెలిపారు. 2019 డిసెంబర్ 25 న గుండా అనంతలక్ష్మి ప్రోత్భలంతో పంతంగి కృష్ణయ్య, పంతగి మాల్సూర్, పంతంగి సాయి కుమార్,పంతంగి సత్యనారాయణ, ఉయ్యాల ఆది నారాయణ అనే వ్యక్తులు ఆశ్రమంలో నిర్మించిన మండపాన్ని అందులో ఉన్న సీత, రామ, లక్ష్మణ ,హనుమంతుల విగ్రహాలను ధ్వంసం చేశారు. వారిపై ట్రస్ట్ సభ్యులు సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. పోలీసులు కేసు నమోదుచేసి ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. పోలీసుల సమక్షంలో దేవాలయానికి మావల్ల ఎటువంటి హానీ కలగదని నమ్మబలికిన ఆ వ్యక్తులు మరల ఈనెల 15న రాత్రి సుమారు 11 గంటల సమయంలో ఆశ్రమంలోని ఆలయాన్ని అట్టి దుండగులు జెసిబి సహాయంతో కూల్చివేశారు. ఇదే విషయమై గ్రామస్తులు జూన్ 16వ తేదిన సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ లో దేవాలయాన్ని కూల్చివేసిన వ్యక్తులపై పిర్యాదు చేశారు. సూర్యాపేట యస్ఐ బాలు నాయక్ వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగింది. జులై 2వ తేది మధ్యానం ఆశ్రమం ఆనవాళ్ళు లేకుండా అట్టి గుండగులు భూస్థాపితం చేశారు. అదే రోజు జెసిబి ని పోలీసులు అదుపులోకి తీసుకొని వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇదిలా ఉండగా ఆశ్రమం కోసం గుండా జగన్నాథం విరాళంగా ఇచ్చిన 20 గంటల భూమిలో నూతన దేవాలయ శంకుస్థాపన జరుగుతుండగా భూమిని మాకు అమ్మారంటూ దేవాలయం నిర్మించడానికి వీలు లేదంటూ కొందరు వ్యక్తులు వాగ్వాదానికి దిగారు పోలీసుల ప్రమేయం తో గొడవ సర్ధుమరిగి ఆలయ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి.

ఈ కార్యక్రమంలో శ్రీ రామానంద స్వామి ఆశ్రమ అధ్యక్షులు ఉయ్యాల లచ్చయ, ఉపాధ్యక్షులు ఉప్పు శ్రీనివాస్ నాయుడు, గౌరవ అధ్యక్షులు కుంట్ల భిక్షం రెడ్డి, రాష్ట్రీయ వానరసేన సభ్యులు మహేశ్వరం రవి చంద్ర, విశ్వహిందూ పరిషత్ జిల్లా సహకార్యదర్శి బైరు విజయకృష్ణ , రామభక్తులు, యండ్లపల్లి గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగుల సమస్యల పై మా పోరాటం ఆగదు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా యువమోర్చా మండల అధ్యక్షులు పబ్బు వంశి గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.నిరుద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తున్న యువమోర్చా నాయకులను ముందస్తుగా అరెస్టులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ పోరాటాన్ని ఆపాలనే ప్రయత్నం రేవంత్ సర్కార్ చేయడం జరిగింది భారతీయ జనతా యువమోర్చకు అరెస్టులు లాఠీలు, కొత్త ఎం కాదు ఇవన్నీ ఛేదించుకుంటూ చౌటుప్పల్ మండలం నుంచి కలెక్టరేట్ ముట్టడికి యువమోర్చా నాయకులు భారీ ఎత్తున వెళ్లడం జరిగింది ముందుగా మా కార్యకర్తలకు వందనాలు తెలియజేస్తున్నాను కలెక్టరేట్ దగ్గర భారీగా పోలీసులను మోహరించి యువ మోర్చా నాయకుల పైన దాడి చేయించిన రేవంత్ రెడ్డి ని సూటిగా ప్రశ్నిస్తున్న అయ్యా రేవంత్ రెడ్డి నువ్వు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కెసిఆర్ ని పోలీసులని అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తున్నామంటే కదా ఇప్పుడు మీరు చేస్తున్న పాలన ఏంటి నిరుద్యోగ సమస్యలు పట్టించుకోకుండా బయటి పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసి నీ పదవిని కాపాడుకునే దిశగా నువ్వు పోరాటం చేస్తున్నావ్ నిరుద్యోగ సమస్యలు గనుక మీరు పరిష్కరించకపోతే ఎనిమిది తారీకు నాడు భారతీయ జనతా యువమోర్చా నీ క్యాంప్ ఆఫీస్ ముట్టడి చేస్తుందని హెచ్చరిస్తున్నాను ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి అంతటి నరేష్ గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్38వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి// షేక్ షాకీర్// నల్గొండ జిల్లా//నాగార్జున సాగర్ నియోజక వర్గం// హాలియా మున్సిపాలిటీ//



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ స్థానిక ఎం ఆర్ ఓ ఆఫీస్ ముందు,బాబు జగ్జీవన్ రామ్ 38వర్ధంతి సందర్బంగా ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో వారి విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈకార్యక్రమంలో ఎం ఆర్ పి ఎస్ జిల్లా ఉప అధ్యక్షులు గడుసు సైదిష్ మాదిగ ,ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు గార్ల పాటి ప్రసాద్ మాదిగ, గార్లపాటి చిన్న శేఖర్, కందుల సురేష్, తిరుపతయ్య,సైదులు, తదితరులు పాల్గొన్నారు

## పేదలపై దాడులు చేస్తూ,గుడిసెలు కూల్చిన కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి.



పేదలు వేసుకున్న ఇళ్లకు పట్టాలివ్వాలి.

జిల్లా కలెక్టర్ కు సిపిఎం నాయకుల.వినతిపత్రం

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా. శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి. వినతి పత్రం ఇచ్చినారు అనంతరం సిపిఎం నాయకులు మాట్లాడుతూ.చెన్నూరు మండలం, బావరావుపేట శివారు సర్వేనెంబర్ 8 లో గల 27 ఎకరాల ప్రభుత్వ భూమిలో పేదలు 2023 ఏప్రిల్ 30 నుంచి గుడిసెలు వేసుకొని నివాస ముంటున్నారు.ప్రభుత్వ భూమిని కబ్జాచేసి అక్రమ పట్టాలు చేసుకున్న కబ్జాదారులు స్థానిక పోలీసుల అండతో పేదలపై దాడి చేసి,గుడిసెలను జెసిపి,ట్రాక్టర్లతో కూల్చి వేయడం జరిగింది.ప్రభుత్వ భూమిని కాపాడవలసిన స్థానిక అధికారులు చేతులెత్తేశారు. 18 నెలలుగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ ఇతర పేదలకు రక్షణ కల్పించాలని అధికారులను కోరిన పట్టించుకోవడం లేదు.రెక్కాడితే కానీ డొక్క నిండని పేదలు ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని నివాసముండడం నేరమా? జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోని ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని.పేదలపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని. ఈ సందర్భంగా కలెక్టర్ కి వినతిపత్రం ద్వారా కోరడం జరిగింది. ఈ భూమిపైన విచారణ చేసి పేదలకు న్యాయం చేస్తానని కలెక్టర్ సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఫైళ్ల ఆశయ సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు,సంకె రవి సిపిఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి,గుమాస ప్రకాష్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు,భూ పోరాట నాయకులుశ్యామల ఉమారాణి,సిడం సమ్మక్క,నగేష్,రాజేశ్వరి, సరిత,యామిని,రేణుక, మధు,భూదేవి,సుజాత మరియు గుడిసెలు వేసుకున్న పేదలు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో ఎన్ పి డి సి ఎల్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జయంట్ యాక్షన్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో






మెగా రక్త దాన శిబిరం

ప్రజా గొంతుక న్యూస్, మంచిర్యాల నియోజకవర్గం, మంచిర్యాల్ టౌన్: మంచిర్యాల్ స్థానిక ఐ– టెక్ సిటి మంచిర్యాల టి ఎస్ ఎన్ పి డి సి ఎల్ సూపరిండెంట్ ఇంజనీర్ ఎన్. శ్రావణ్ కుమార్ అధ్యక్షతన శనివారం మంచిర్యాల జిల్లా విద్యుత్ ఉద్యోగుల జెయింట్ యాక్షన్ కమ్యూనిటీ ఛైర్మన్ బొమ్మ సత్తి రెడ్డి ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా రక్త నిధి కేంద్రం వారితో మెగా రక్తదాన శిబిరాన్ని సూపరింటెండెంట్ ఇంజినీర్ కార్యాలయంలో ఎలక్ట్రిసిటీ డి ఈ లు ఏం.ఏం కైసర్, బి. రాజన్న, పెద్ది రాజం, కన్వీనర్ పి. రమేశ్, కొ–కన్వీనర్స్ నూక రాజ శేకర్, విలాస్ ఏడిఈ లు జి. మోహన్ రెడ్డి, బాల క్రిష్ణ, తిరుపతి, కాటం శ్రీనివాస్, శరత్, ఏఈ లు కలీం, మంచాల శ్రీనివాస్ , సాయి క్రిష్ణ , మహేందర్ రెడ్డి, యూనియన్ నాయకులు డి. కొండయ్య, ఉస్కా నర్సయ్య మరియు విద్యుత్ శాఖ సిబ్బందితో మెగా రక్త దాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో 136 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేయడం జరిగింది. ఈ మెగా రక్త దాన శిబిరం నిర్వహించినందుకు ఎన్. శ్రావణ్ కుమార్ ఏ ఈ కి పుష్ప గుచ్చం ఇచ్చి శాలువాతో సన్మానించడం జరిగింది. అలాగే ఈ రక్త దాన శిబిరం విజయవంతం కావడంలో ప్రముఖ పాత్ర వహించిన జెయింట్ యాక్షన్ కమ్యూనిటీ ఛైర్మన్ కి, ఎలక్ట్రిసిటీ డి ఈ లకు, ఏ డి ఈ లకు, ఏ ఈ లకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల జిల్లా సబ్యులు శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్బంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల జిల్లా ఛైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం రక్త నిధి కేంద్రంలో నిలువలు పూర్తిగా అట్టడుగు స్థాయికి చేరుకున్నాయి కావున స్వచ్ఛంద సేవా సంస్థలు, యువత ముందుకు వచ్చి రక్త దానం చేసి ఆపదలో ఉన్నవారి ప్రాణాలు కాపడమని ఈ ప్రకటన ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎన్ పి డి సి ఎల్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమ్యూనిటీ నాయకులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల జిల్లా జనరల్ సెక్రెటరీ చందూరి మహేందర్, స్టేట్ ఎం సి మెంబర్ వి. మధుసూదన్ రెడ్డి, కోశాధికారి కె. సత్యపాల్ రెడ్డి, మేనేజ్మెంట్ కమిటి సభ్యులు కాసర్ల శ్రీనివాస్, బి. సత్యనారాయన రావు, ఏం. సత్యనారాయన రెడ్డి, చుంచు శంకరయ్య, రక్త నిధి వైద్యులు శ్రీమతి ప్రియాంకా సక్సేనా తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ శంషాబాద్ మండల అధ్యక్షులుగా మంచర్ల విజయ్ కుమార్ ఏకగ్రీవ ఎన్నిక



ప్రజా గొంతుక /శంషాబాద్

శంషాబాద్,ఎమ్మార్పీఎస్ జూలై 7న ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని షాబాద్ ఎమ్మార్పీఎస్ మండల శాఖ సమావేశం కావడం జరిగినది.శంషాబాద్ మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా మా%శీ%చర్ల విజయ్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు, ఎమ్మార్పీఎస్ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎస్సిల వర్గీకరణ అంశాన్ని పరిష్కరించకుండా.... జాప్యం చేస్తూ మాదిగలకు అన్యాయం చేస్తున్న కేంద్రం వైఖరికి నిరసనగా.ఎం.ఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూలై 7న వర్గీకరణ సాధనకై శంషాబాద్ మండల్ అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ ఇందిరా పార్కు దీక్ష కు వందలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని విజయకుమార్ పిలుపునిచ్చారు.

## వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్/ యాదాద్రి





ఆత్మకూరు మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు . ఈ సందర్భంగా ఏ ఎన్ ఎం మమత మాట్లాడుతూ చిన్న పిల్లలకు నెల నెల క్రమం తప్పకుండా టీకాలు వేయించాలని అన్నారు . ఎక్కడ వీలుంటే అక్కడ ప్రభుత్వ ఆసుపత్రిలోనే టీకాలు వేయించాలని కోరారు . ఈరోజు మీరు వేయించే టీకాలే రేపటి వారి భవిష్యత్ కి వ్యాధి నిరోధక మందు అని అన్నారు . టీకాలు వేయించకుంటే రక రకాల ఇన్ఫెక్షన్లు పిల్లలకు వస్తాయని వాటిని తట్టుకొనే శక్తి వారికి ఉండదు అని అందుకే సమయానికి టీకాలు వేయించాలని తల్లిదండ్రులను కోరారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కృష్ణవేణి , వైష్ణవి తదితరులు పాల్గొన్నారు .

## బోనాల జాతర ఫోక్ సాంగ్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా శనివారం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.తెలంగాణ ప్రజల ఆషాఢ మాస పండుగ అయిన బోనాల జాతర సందర్భంగా ప్రముఖ ఫోక్ సింగర్ శ్రీ కోటి అమూల్య స్వయంగా వ్రాసి పాడిన బోనాలు షురు, మా బోనాలు సూడు అనే పాటను ఆవిష్కరించినారు గాయకురాళ్లను సహాయ సహకారాలు అందించిన ఆకుల సందీప్, ఎండి.ముజహిద్, శివ కిరణ్ పోలు నరేష్ ను ఎమ్మెల్యే వివేక్ అభినందించినారు

## అయ్యప్ప ధర్మాప్రచార సభ జిల్లా అధ్యక్షులు గా ముత్యంరాజు ఎన్నిక



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: అఖిల భారతీయ ధర్మ ప్రచార సభ సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా రంగు ముత్యంరాజు గురుస్వామినీ ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏ బి ఏ పి జిల్లా సమావేశం శనివారం అయ్యప్ప స్వామి దేవాలయం లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా జిల్లా కమిటీ నీ ఎన్నుకున్నారు. ఇట్టి ఎన్నికలకు జాతీయ కమిటీ సభ్యులు పరిశీలక్కులుగా వచ్చారు సమక్షంలోనే ఎన్నికలు నిర్వహించారు. అధ్యక్షులు గారు రంగు ముత్యంరాజు, ఉపాధ్యక్షులు గా కంచర్ల శేఖర్ గురుస్వామి, ప్రధాన కార్యదర్శి గా కొత్తగాట్టు యాదగిరి, కోశాధికారి గా మాశెట్టి నరేష్, పి ఆర్ ఓ గా సుంకాని శ్రీనివాస్, కామాండెంట్ గా పులుసు ఎల్లేష్ లు గా ఎన్నికైన్నారు. వారితో పాటు పదిమంది జిల్లా కమిటీ సభ్యులు గా ఎన్నుకోబడ్డారు. జిల్లా అధ్యక్షులు గా ఎన్నికైన ముత్యంరాజు గురుస్వామిని పలువురు అభినందించారు.

# దండుపేట గ్రామ ప్రజల పట్ల స్థానిక అధికారుల నిర్లక్ష్య వైఖరి నశించాలి.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల నాయకత్వం సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి కొండ కౌశిక్ మాట్లాడుతూ దండుపేట కాలనీ,భూముల లంక గ్రామస్తులు రోజువారీగా ప్రయాణిస్తున్న ప్రధాన రహదారి మొత్తం గుంతల గుంతలుగా మారి సర్వనాశనం అయిందని ఆయన తెలిపారు.వర్షాకాలం రావడంతో ఆ గుంతలలో వర్షం పడ్డ ప్రతిసారి నీళ్లు నిలిచిపోయి రాకపోకల పట్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహన ప్రయాణ సైతం కూడా అతి కష్టంగా సాగుతుందని ఆయన మండిపడ్డారు.దీనికి కారణం స్థానిక అధికారులు నిర్లక్ష్యం వైఖరే అని అన్నారు.తక్షణమే అధికారులు స్పందించి ప్రజలు పడుతున్న ఈ ఇబ్బందిని గుర్తించి రోడ్డును గుంతలు గుంతలుగా లేకుండా వర్షపు నీరు ఆ గుంతలలో నిలువ లేకుండా మరమ్మతులు చేపించి స్థానిక ప్రజలకు సాపి ప్రయాణం కోనసాగేలా సహకరించాలని మాస్ లైన్ పార్టీ డిమాండ్ చేస్తున్నదని అన్నారు.అలాగే దండుపేట కాలనీలో గత సంవత్సర కాలంగా వీధిలైట్లు లేకుండా స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు ప్రజలు మాకు సమాచారం తెలిపారని అన్నారు. వీధిలైట్లు లేని కారణంగా గత సంవత్సర కాలంగా రాత్రిపూట చీకట్లో మగ్గుతున్న ప్రజలకు విషపూరితమైన పాములు తేళ్లు కరిసి ప్రమాదవశాత్తు జరగరానిది ఏమన్నా జరిగితే దాని పూర్తి బాధ్యత అధికారులే వహించాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే ఉద్యమ బాట పడతామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మి, సారమ్మ, కుమారి,మాణిక్యం,రామ తులసి,రవీంద్ర,రామకృష్ణ,దుర్గాప్రసాద్, రామారావు,కోటేష్,మురళి,తదితరులు పాల్గొన్నారు.



# పీర్ల పండుగ వేడుకలకు ఆహ్వానం పలుకుతూ టీజేప సూర్యాపేట జిల్లా కమిటీకి ఆహ్వాన పత్రికలను అందజేసిన పీర్ల ముజావర్లు సైదా,మోయిన్ నాగుల్ మీరా



ప్రజా గొంతుక న్యూస్ హుజూర్నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలో ఈ నెల 7 నుండి 17 వరకు హిందువులు ముస్లింలు ఐక్యతగా జరుపుకునే అత్యున్నతమైన మొహరం పండుగకు తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ (టీజేఏ)సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా, కమిటీ సభ్యులు కుటుంబ సమేతంగా హాజరై విజయవంతం చేయాలని పీర్ల ముజావర్లు షేక్ సైదా, షేక్ నాగుల్ మీరా, షేక్ మొయిన్ శనివారం హుజూర్ నగర్ పట్టణంలోని టౌన్ హాల్ నందు ఆహ్వాన పత్రం అందజేశారు.ఈ సందర్భంగా టీజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ దైవప్రవక్త ముహమ్మదుగారి మనమళ్ళు హసన్, హుసేన్ ల వీరోచిత ప్రాణత్యాగాన్ని జ్ఞాపకం చేసుకుంటూ పీరుల్ని ఊరేగిస్తారని తెలుగు ప్రాంతాల్లో మొహరం ను పీర్ల పండుగ అంటారన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఏ సూర్యపేట జిల్లా కోశాధికారి కే మధు, కార్యవర్గ సభ్యులు, భీమపంగు వెంకటేశ్వర్లు, నందిగామ నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనపల్లి గ్రామంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించిన స్పెషల్ పార్టీ పోలీసులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దుమ్ముగూడెం పోలీసులు మరియు జిల్లా స్పెషల్ పార్టీ సిబ్బంది మండలంలోని మావోయిస్టు ప్రభావిత వలస గుత్తికొయ గ్రామమైన ముల్కనపల్లిలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ ను నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా అనుమానిత వ్యక్తుల కోసం ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది.అనంతరం గ్రామంలో నివసిస్తున్న మొత్తం 21 కుటుంబాలతో సమావేశం నిర్వహించారు.గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని,అదేవిధంగా తమ స్వార్థ ప్రయోజనాల కోసం తమ ఉనికి కోసం ఆదివాసి ప్రాంత అభివృద్ధిని అడ్డుకుంటూ ఆదివాసీల అభివృద్ధి నిరోధకులుగా మారిన నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించవద్దని గ్రామస్తులకు సూచించినట్లు దుమ్ముగూడెం సీఐ అశోక్ తెలిపారు.దోమల బారిన పడకుండా ఇండ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.డెంగ్యూ మరియు మలేరియా లాంటి విష జ్వరాల ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలని గ్రామస్తులకు సూచించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ బి.అశోక్,ఎస్సై పి.గణేష్, ఆర్ ఎస్ ఐ హుస్సేన్,స్పెషల్ పార్టీ సిబ్బంది మరియు ముల్కనపల్లి గ్రామ పెద్దలు మడకం రామయ్య, మడకం మాడయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలను పట్టించుకోని డిండి సాంఘిక సంక్షేమ గురుకుల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి,




అధికారుల నిర్లక్ష్యం వల్లే స్కూళ్లలో ఇలా జరుగుతున్నాయి
ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్
ప్రజా గొంతుక ప్రతినిధి/ డిండి:

విద్యార్థుల సమస్యలు పట్టించుకోని డిండి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు,ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ మాట్లాడుతూ పాఠశాల పరిసరాలను,పరిశుభ్రంగా ఉంచకపోవడం విద్యార్థులు ఉన్నటువంటి గదులను పరిశుభ్రంగా ఉంచకపోవడం వలనే ఇలా జరిగిందని అన్నారు.విద్యార్థులపై ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని అధికారులను కోరారు గత వారం 10 రోజుల నుండి దాదాపు 16 మంది విద్యార్థులకు ఎలుకలు కరిచిన అంటి ముట్టనట్టే ఉంటున్న ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని అన్నారు. పరిసరాల అపరిశుభ్రత వలన విద్యార్థులు నిత్యం అనారోగ్యానికి గురై తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని హాస్టల్లో ఉంటున్న విద్యార్థులకు భద్రత కరువైందని అన్నారు.గత వారం రోజుల నుంచి ఉడికి ఉడకని ముద్దలాంటి అన్నం పెడుతున్నారని అన్నం తినలేక విద్యార్థులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు అన్నం తిన్న విద్యార్థులు అనారోగ్యాలకు గురవుతూన్నారని హాస్టల్ సమస్యలపై ప్రిన్సిపాల్ ని వివరణ అడగగా నిర్లక్ష్యంగా పొంతన లేని సమాధానాలు చెప్తావున్నారని ప్రిన్సిపాల్ నిర్లక్ష్యం వలనే ఇలా జరిగిందని అన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ఆందోళన చెందుతున్నారని వెంటనే పై అధికారులు విచారణ చేసి ఈ ఘటనకు బాధ్యులైన ప్రిన్సిపల్ మరియు సిబ్బందిపై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని అధికారులను కోరారు.లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు సూరిగి వినయ్,డివిజన్ సహాయ కార్యదర్శి ఎనమల్ల సాయి,ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ నాయకులు నూతనగంటి హనుమంతు,బి వెంకటేష్,బి అరవింద్,శశి,అరుణ్,జగదీష్, మహేష్,శశాంత్,భాను పాల్గొన్నారు.

# జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్లో బాబూ జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి నివాళులు

మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్
ప్రజాగొంతుక న్యూస్ జులై 06, జవహర్ నగర్.



స్వాతంత్ర్య సమరయోధుడు, కేంద్రమంత్రిగా, దేశ ఉపప్రధానిగా దేశానికి సేవలు అందించిన బాబూ జగ్జీవన్ రామ్ 38వ వర్ధంతి సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ పూలమల వేసి నివాళులర్పించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ..అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు, బాబూ జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శనీయం తెలిపారు... ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి

ప్రజాగొంతుక న్యూస్ //భీమదేవరపల్లి



హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం అణగారిన వర్గాల అభివృద్ధి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని జెఏసి చైర్మన్ డ్యాగల సారయ్య తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తాలో ఆయన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ డ్యాగలసారయ్య మాట్లాడుతూ జాతీయ స్ఫూర్తి కలిగి విద్యార్థి దశ నుండే గాంధీ టోపీ ధరించి పాఠశాలకు వెళ్లి తన యొక్క దేశభక్తిని ప్రస్ఫుటింపజేసిన గొప్ప సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ అన్నారు.1930లో జరిగిన దండి ఉప్పు సత్యాగ్రహం దీక్షలో పాల్గొని స్వాతంత్రోద్యమ స్ఫూర్తిని పొంది దేశానికి స్వాతంత్రం సిద్ధించే వరకు దేశమంతా తిరుగుతూ యువత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనడంలో కీలకపాత్ర పోషించాడన్నారు. స్వాతంత్రం అనంతరం 1952లో జరిగిన మొదటి పార్లమెంటు ఎన్నికలలో సభ్యునిగా గెలుపొంది దేశ కార్మిక శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి కార్మికులకు వెట్టి చాకిరి నుండి విముక్తి కలిగించి 12 -14 గంటల పని కాలాన్ని ఎనిమిది గంటలకు కుదించి శ్రమకు తగిన వేతనాన్ని కల్పించి అనేక కార్మిక చట్టాలను రూపొందించిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ కు దక్కుతుందన్నారు.తపాల శాఖ మంత్రిగా,వ్యవసాయ శాఖ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి ఊరురా తపాల కార్యాలయాలను విస్తరింప చేశారన్నారు.వ్యవసాయ భూములను గుర్తించి సాగు విస్తీర్ణాన్ని పెంచి హరిత విప్లవానికి పునాది వేశారన్నారు.ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్ సి ఐ)ని స్థాపించి 30 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు.మహనీయుడు బాబు జిజ్జీవన్ రామ్ ఆలోచన విధానాన్ని ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకుపోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ నాయకులు చెప్యాల ప్రభాకర్, మండల జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య,హుస్నాబాద్ నియోజకవర్గ ఎంఆర్పిఎస్ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలుగూరి రాజు,న్యాయవాది తాళ్లపల్లి మధుకర్,దళిత సంఘం నాయకులు బండారి సురేందర్,నక్క సునీల్,సంగటి వెంకటేశ్వర్లు,తాళ్ల పెల్లి ఆశీర్వాదం,తాళ్లపల్లి ఐలయ్య,రుద్రారపు సంజీవ్,మాడుగుల ప్రభుదాస్, జిమ్మల భీమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పి వై ఎల్ రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయండి

పివైఎల్ రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు
పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి కోర్సా రామకృష్ణ
ప్రజా గొంతుక జూలై 6 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



జూలై 13,14 తేదీలలో మధిర పట్టణంలో జరిగే ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పి వై ఎల్ రాష్ట్ర కోశాధికారి వాసం బుచ్చిరాజు,పి వై ఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి కోర్సా రామకృష్ణ యువతకు పిలుపునిచ్చారు.అశ్వరావుపేట మండల కేంద్రం లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పివైఎల్ పాల్వంచ డివిజన్ కమిటీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.ప్రపంచ దేశాలలోనే అత్యధికంగా యువ సంపద కలిగిన దేశం భారతదేశం.కానీ యువశక్తిని పాలకులు సద్వినియోగం చేసుకోవడం లేదు.మద్యం,డ్రగ్స్,గంజాయి తదితర మత్తులో ఉండేలా యువతను నిర్వీర్యం చేస్తున్నారు.దీనికి తోడు కుల,మతాల మంటలో యువతే సమిధలై పోతున్నారు.యువతను సక్రమార్గంలో నడపాల్సిన పాలకులే దీనికి ఆజ్యం పోస్తున్నారు.ఈ పోకడకు చెక్ పెట్టాల్సిన బాధ్యత మనందరిపై వున్నది.యువతలో పెడధోరణులు తొలగింపచేసి,ప్రశ్నించే చైతన్యాన్ని రగిలించడం,దేశభక్తిని పెంపొందించడంలో ప్రగతిశీల యువజన సంఘం పీవైఎల్ క్రియాశీలక పాత్ర పోషిస్తుంది.అలాగే యువత నిత్యం ఎదుర్కొంటున్న దైనందిన సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తున్నది.ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని,ఉపాధి అవకాశాలు కల్పించాలని పెద్ద ఎత్తున పోరాటాలను నిర్వహించిందని.ప్రభుత్వ హాస్పటల్స్ ద్వారా పేదలకు మెరుగైన వైద్యం అందించాలని దశల వారీ కార్యక్రమాలు పోరాటాలు చేసిందని.రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులు అందించాలని సన్న బియ్యాన్ని ఇవ్వాలని కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని,గ్యాస్ 500 రూ లకే సబ్సిడి ద్వారా అందించాలనీ అలాగే బెల్టు షాపులను నియంత్రించాలని,పబ్జి గేమ్స్ నిషేదించాలని, బస్టాండ్,రైల్వే స్టేషన్ పార్కింగ్లలో ఇష్టా రాజ్యంగా వసూళ్ళు చేస్తున్న ఫీజుల దోపిడీపై తదితర సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ.యువతలో ప్రశ్నించే చైతన్యం,శాస్త్రీయ దృక్పదం కల్గించేందుకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి 150 మంది ప్రతినిధులతో పి వై ఎల్ విద్యా వైజ్ఞానిక తరగతులను రాష్ట్ర స్థాయిలో జూలై 13,14,తేదీలలో ఖమ్మం జిల్లా మధిర పట్టణంలో నిర్వహిస్తున్నాము.ఈ తరగతులకు యువత పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పి వై ఎల్ డివిజన్ కమిటీ సభ్యులు కుంజ అర్జున్,పద్దం లక్ష్మణరావు,బాడిషా లక్ష్మణరావు,నీలం భాస్కర్,కాకా వెంకటేష్,కంగాల గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

కుల్కచర్లలో ఘనంగా జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు
జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించిన పలువురు ముఖ్య నాయకులు
మండల దళిత సంఘం అధ్యక్షులు కర్రె భరత్ కుమార్



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని చిన్నగెట్ ప్రధాన చౌరస్తాలో మండల దళిత సంఘం అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ స్థానిక యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల దళిత సంఘం అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ మాట్లాడుతూ జనం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖుడు,స్వాతంత్ర్య సమరయోధుడు,తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు.తర్వాత బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వతంత్ర సమరయోధులుగా సంఘ సంస్కర్తగా తన పరిపాలన దక్షతతో అఖండ భారతావానికి విశేష సేవలందిచాడని కొనియాడారు. సమాజంలో అనగారిన వర్గాల సంక్షేమం కోసం,కుల, మత రహిత సమాజం కోసం అలుపెరుగని కృషి చేశారని అన్నారు.అదేవిధంగా దేశంలో సామాజిక న్యాయ సాధనకు ఎంతో కృషి చేసాడని కొనియాడారు.సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం ముఖ్య నాయకులు,సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థి చదువుకు బాసటగా నిలిచిన సీఐ రాజువర్మ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని మారుమూల అటవీ గ్రామమైన కోరకట్ పాడు కు చెందిన నిరుపేద విద్యార్థి రవ్వా జోగ్నేష్ ఇటీవల అస్సాంలో ఇంజనీరింగ్ పూర్తి చేసి, ప్రభుత్వ ఉద్యోగం పొందాలనే దృఢమైన సంకల్పంతో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న చర్ల సీఐ ఏ.రాజు వర్మ మానవత్వంతో చలించిపోయి విద్యార్థి ప్రభుత్వ ఉద్యోగం పొందడానికి కోచింగ్ నిమిత్తం తమ వంతు సహాయ సహకారాలు అందించాలనే ఆలోచనతో శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో 10000 రూపాయల ఆర్థిక వితరణ అందజేశారు.పేద,గిరిజన,దళిత, బడుగు బలహీన వర్గాల విద్యార్థులు చదువుల్లో ఉన్నత స్థానంలో ఉండాలని నిరంతరం కోరుకునే సీఐ రాజు వర్మ పేద విద్యార్థికి ఆర్థిక వితరణ అందజేయడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో చర్ల ఎస్సై ఆర్ నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రైతులకు జామాయిల్ మొక్కలు పంపిణీ

ప్రజా గొంతుక జూలై 6 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి





ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అటవీ వ్యవసాయ శాస్త్ర విభాగనికి చెందిన ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఏ వి రామాంజనేయులు సహకారంతో మండలం లోని మొగరాళ్ళ గుప్ప గ్రామంలో రైతులకు ఆగ్రో మోడల్ ప్లాంటేషన్ కొరకు జామాయిల్ మొక్కలను గిరిజన ఉప పథకం క్రింద సొసైటీ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో రైతులకు ఉచితంగా జామాయిల్ మొక్కలను పంపిణీ చేయడం జరిగింది.జామయిల్ ను జంట సాళ్ల పద్ధతిలో వేసి అంతర్ పంటలుగా మొక్కజొన్న,పెసర,మినుము,బొబ్బర,వేరుశేనగ మొదలగు పంటలను సాగు చేసి అదనపు ఆదాయం పొందాలని రైతులను కోరటం జరిగింది.ఈ కార్యక్రమం లో ఎస్ ఎస్ జి ఎస్ సంస్థ సిబ్బంది ఏపీవో సుంకర రంగారావు,సీవో సమ్మయ్య,ముత్యాలరావు పాల్గొనడం జరిగింది.

## అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని రిలే నిరాహార దీక్ష చేపట్టిన సిఐటియు, జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్




ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.

ములుగు జులై 6 : 65 సంవత్సరాల పైబడిన అంగన్వాడీ టీచర్లుకు 2 లక్షలు, హెల్పర్ కు లక్ష రూపాయలు, జీతంలో సగం పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ, జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడతు అంగన్వాడీ లకు అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చి నిర్ధాక్షణ్యంగా వారి స్థానంలో కొత్తవారిని రిక్రూట్మెంట్ చేయడము వారిని ఇంటికి పంపడము న్యాయం కాదని అన్నారు. అదేవిధంగా మంత్రి సీతక్క రెండు లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి, ఆచరణలో మాత్రం జీవో నెంబర్ 10ని అడ్డుపెట్టుకొని అధికారులు మాత్రం వయసు 65 సంవత్సరాలు దాటిన వాళ్లు అంగన్వాడి సెంటర్ కు రావద్దని వివరాలు సేకరిస్తున్నారు. అందుకని జీవో నెంబర్ 10ని వెంటనే రద్దుచేసి కొత్త జీవను వెంటనే విడుదల చేయాలని అన్నారు. పెన్షన్ పై ప్రభుత్వ ప్రకటన నిర్దిష్టంగా లేదని ఆసరా పెన్షన్ ఇస్తామని చెప్పడం ఎలా కరెక్ట్ అవుతుందని అన్నారు. ఈ రిలే నిరాహార దీక్షలకు టిఆర్ఎస్ మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్, టిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు, భూక్య జంపన్న నాయక్, రైతు సంఘం, కె జీ కె ఎస్, డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శిలు ఎండి గపూర్, గుండెబోయిన రవి గౌడ్, రత్నం ప్రవీణ్ మద్దతు తెలుపుతూ మాట్లాడారు ప్రభుత్వం అంగన్వాడీల యొక్క న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడి టీచర్లు సరోజన, భాగ్యలక్ష్మి, ప్రేమకుమారి, వెంకటరమణ, సరిత, రమాదేవి, నిర్మల, రుక్మిణి, మంజుల, విజయ లక్ష్మి, టిఆర్ఎస్ నాయకులు మహేందర్, రాజేందర్, డివైఎఫ్ఐ నాయకులు కలవల రవీందర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్క్ అడ్జస్ట్ పేరిట జరుగుతున్న అనధికార డిప్యూటేషన్స్ ని ఖండిస్తున్నాము

### -పి ఆర్ టి యు టి ఎస్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్

ప్రజా గొంతుక న్యూస్/మంథని/జూలై 6



వర్క్ అడ్జస్ట్ పేరిట జరుగుతున్న అనధికార డిప్యూటేషన్స్ ని ఖండిస్తున్నామని పి ఆర్ టి యు టి ఎస్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కర్రు సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు

ఇప్పటికే జరిగిన బదిలీలలో అనధికార రేషనలైజేషన్ నిర్వహించి ఉన్న పోస్ట్ ల కంటే తక్కువ చూపించి బదిలీలు నిర్వహించిన ప్రభుత్వం ఇప్పుడు వర్క్ అడ్జస్టైంట్ పేరుతో బదిలీ అయిన మాతృ పాఠశాల నుండి వేరే పాఠశాలకు పంపడం నిజంగా ఆక్షేపనీయం అని వారన్నారు. ఇప్పటికే విద్యావ్యవస్థ తరగతికి సరిపడా విద్యార్థులు లేక కుంటుపడుతున్న సమయంలో విద్యా వాలంటీర్లను కేటాయించి వ్యవస్థను తీర్చి దిద్దాల్సిన సమయంలో వర్క్ అడ్జస్టైంట్ ల ద్వారా ఎస్ జి టి లకు ఇటు విద్యార్థులకు తీవ్రమైన అన్యాయం చేస్తోందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకొని ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించి గతంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రాథమిక పాఠశాలలకు పి ఎస్ ఎచ్ ఎం పోస్ట్ లను మంజూరు చేసి వర్క్ అడ్జస్టైంట్ లను విరమించుకొని ఇటు ఉపాధ్యాయులకు అటు విద్యార్థులకు మేలు కలిగే నిర్ణయాలు తీసుకొని విద్యావ్యవస్థ ఉన్నతికి కృషిచేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు

## తైక్వాండో పోటీ లో ప్రభుత్వ కళాశాల విద్యార్థికి గోల్డ్ మెడల్

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



శనివారం రోజున చొప్పదండి మండల కేంద్రంలో నిర్వహించిన

కరీంనగర్ జిల్లా స్థాయి తైక్వాండో పోటీ లో సుల్తానాబాద్

ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చదువుతున్న విద్యార్థి పెద్ది పార్థు

జూనియర్ విభాగంలో అండర్ 68 కిలో కేటగిరీలో గోల్డ్ మెడల్ , పూమ్సే లో సిల్వర్ మెడల్ సాధించాడు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి జి.సంతోష్ ,కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ డి.మనోహర్ , వైస్ ప్రెసిడెంట్ పెండ్లి రాజేందర్ , జనరల్ సెక్రెటరీ ఎస్.సంతోష్ , పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ నేవూరి సతీష్ కుమార్ పాల్గొని పార్థును అభినందించారని సూర్య తైక్వాండో అకాడమి కోచ్ రాజేందర్ తెలియచేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మెహరాజ్ , ఉపన్యాసకులు, సిబ్బంది విద్యార్థులు అభినందనలు తెలిపి భవిష్యత్తులో మరిన్ని పథకాలు గెలవాలని కోరారు.

## సర్పంచుల పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి...

మనోహరాబాద్ 06జూలై(ప్రజా గొంతుక)



రాష్ట్రంలో సర్పంచులు గ్రామాభివృద్ధి కోసం సొంత నిధులతో చేసిన పనులకు ప్రభుత్వం నుంచి డబ్బులు రాక ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నామని,సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతూ నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి శనివారం రాష్ట్ర సర్పంచుల ఫోరం వినతి పత్రాన్ని అందజేసింది.తెలంగాణ రాష్ట్రంలో 2019 - 2024 కాలవ్యవధిలో పనిచేసిన సర్పంచులు రాష్ట్ర వ్యాప్తంగా తమ గ్రామ పంచాయతీ పరిధిలో అప్పటి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సూచనలు,ఆదేశాల మేరకు అభివృద్ధిలో భాగంగా వీధిలైట్ల నిర్వహణ,అంతర్గత మురుగు కాలువల ఏర్పాటు,పల్లె ప్రకృతి వనం,రైతు వేదిక,వైకుంఠధామం,మనఊరు - మనబడి,పల్లెప్రగతి,మిషన్ భగీరథ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో చేపట్టి ఆదర్శ గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్దామని వారన్నారు.అదేవిధంగా పారిశుధ్య నిర్వహణలో విప్లవాత్మకమైన మార్పును ప్రవేశపెట్టి ప్రజలతో,గ్రామపంచాయతీ సిబ్బందితో కలసి ఆరోగ్యవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు.అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం నుంచి సరైన సమయంలో నిధులు అందకపోయినా తమ గ్రామాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేసే క్రమంలో సొంత డబ్బులు వెచ్చించామన్నారు.సర్పంచుల గడువు ముగిసి నెలలు కావస్తున్న ఇప్పటికీ పెండింగ్ బిల్లులు అందక రాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీ సర్పంచుల యొక్క బాధలు వర్ణనాతీతమన్నారు.అదేవిధంగా పారిశుధ్య కార్మికులకు జీతాలు అందక సిబ్బంది అనేక బాధలు పడుతున్నారని తెలిపారు.సర్పంచుల పెండింగ్ బిల్లులతో పాటు పారిశుధ్య కార్మికుల వేతనాలను వెంటనే చెల్లించే విధంగా అసెంబ్లీ సమావేశాలలో చర్చించి న్యాయం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు గూడూరు లక్ష్మీనర్సింహ రెడ్డి,ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్,ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్,నాయకులు బి.చంద్ర శేఖర్,కె.నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### పిసిసి అధ్యక్ష పదవి అద్దంకి దయాకర్ కు ఇవ్వాలి



ప్రజాగొంతుక న్యూస్/ యాదాద్రి

ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రముఖ పారిశ్రామిక వేత్త , జిల్లా కాంగ్రెస్ నాయకులు తొర్ర విష్ణు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ కి పీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని లేకపోతే శాసన మండలి సభ్యులుగా అవకాశం ఇచ్చి మంత్రిని చేయాలని కోరారు . బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేస్తున్నామని చెప్తున్న మన కాంగ్రెస్ పార్టీ అద్దంకి ని మాత్రం ఆగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . వెంటనే ఏ ఐ సి సి పెద్దలు , పీసీసీ పెద్దలు చర్చలు జరిపి అద్దంకి దయాకర్ కి సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు . పార్టీ కోసం కష్టపడ్డ వారిని గుర్తించాలని కోరారు . జిల్లాలో కొత్తగా ఎవరు పార్టీలోకి వచ్చిన స్థానిక పార్టీ కార్యకర్తల అనుమతి తీసుకోవాలని డీసీసీ అధ్యక్షులను కోరారు .

## ఎల్ ఓ సి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

### చిక్సిత కోసం రెండు లక్షల పది వేల ఎల్ ఓ సి చెక్కు అందజేత

ప్రజగొంతుక న్యూస్/మంథని/జులై 6



తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిళ్లశ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని మంథని బిట్టుపల్లి గ్రామానికి చెందిన పోగుల మనోజ్ కుమార్ కు రూ.2,10,000ఎల్ ఓ సి ఇప్పించారు.మంథని నియోజకవర్గం లోని మంథని బిట్టుపల్లి గ్రామానికి చెందిన పోగుల మనోజ్ కుమార్ గారికి మానసిక వైకల్యానికి సంబంధించిన( 2,10,000 ఎల్ ఓ సి) నిమ్స్ ఆసుపత్రిలో మానసిక వైకల్యత తో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు తెలుపగా వెంటనే సి ఎం ఆర్ ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త%శీ% వీరికి రెండు లక్షల పది వేల ఎల్ ఓ సి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.రూ రెండు లక్షల పది వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా నిర్వహించిన శ్యాం ప్రసాద్ ముఖర్జీ గారి జయంతి

ప్రజా గొంతుక న్యూస్/మంథని/జులై 6



మంథని మండలం గుంజపడుగులో మండల అధ్యక్షుడు విరబోయిన రాజేందర్ ఆధ్వర్యంలో హిందూ జాతీయవాద నాయకుడు , 370 ఆర్టికల్ రద్దు కోసం పోరాడి దేశంలో ఒకే చట్టం ఒకే జెండా ఒకే రాజ్యాంగం ఉండాలని కోరుకున్న జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు , శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి అనంతరం దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు అమ్మ పేరుతో మొక్కలను నాటడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి ఎల్కా సాదానందం, బూత్ అధ్యక్షులు మనుక కొమురయ్య, బూడిద విష్ణు వర్ధన్, కంచు మల్లేష్, సీనియర్ నాయకుడు గుమ్మడి శ్రీనివాస్, విరబోయిన తిరుపతి, కాయితి శ్యామ్, సాదుల సురేష్ తదితలు పాల్గొన్నారు.

## కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రిని కలిసిన శ్రీధర్ రెడ్డి తల్లిదండ్రులు

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/జూలై 07



చిన్నంబావి మండలంలోని లక్ష్మిపల్లి గ్రామంలో మే 23న జరిగిన బొడ్డు శ్రీధర్ రెడ్డిని హత్య చేసిన నిందితులు ఎవరు అనేది ఇప్పటి వరకు తేల్చకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని హత్యను చేదించడంలో పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఈరోజు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసిన బొడ్డు శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులు చిన్నంబావి మండల మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ, మాజీ జెడ్పీటిసి కేసిరెడ్డి వెంకటరమణమ్మా, చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ గోవింద శ్రీధర్ రెడ్డి, ముఖ్య నాయకులు కొల్లాపూర్ తాలూకా బిజెపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎల్లెని సుధాకర్ రావు ఆధ్వర్యంలో బండి సంజయ్ కుమార్ నీ కలిసి తమ కొడుకును చంపి దాదాపు 50 రోజులు కావస్తున్న ఇప్పటివరకు నిందితులు అరెస్టు చేయకపోవడం దారుణమని తమ బాధను మంత్రి కి విన్నవించుకోవడం జరిగింది వీరితోపాటు వనపర్తి జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి బిఆర్ఎస్ మాజీ సర్పంచులు మధు, రామస్వామి, శివ, సింగిల్ విండో డైరెక్టర్ దేగ శేఖర్ యాదవ్ ఇంద్రసేనారెడ్డి, నియోజకవర్గ బిజెపి నాయకులు మేకల శ్రీనివాస్ యాదవ్,సందు రమేష్, జలాల శివుడు,బీమేష్, అన్వేష్ తదితరులు కలవడం జరిగింది మీరు అధైర్యపడవద్దని దోషులను పట్టుకునే వరకు బిజెపి పార్టీ మీకు అండగా ఉంటుందని వారికి భరోసానివ్వడం జరిగింది లీగల్ సేల్ అడ్వకేట్లను మీ గ్రామానికి పంపిస్తామని చెప్పడం జరిగింది

## నూతన విద్యార్థులకు విప్లవ స్వాగతం

జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ, మహిళా డిగ్రీ, యూనివర్సిటీలను ఏర్పాటు చేయాలి.

పుల్లూరి సింహాద్రి పిడిఎస్.యు జిల్లా అధ్యక్షులు




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: విద్యారంగ సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తూ విద్యార్థుల హక్కుల కోసం ఉద్యమించే ఏకైక విద్యార్థి సంఘం పిడిఎస్.యు అని జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతన విద్యార్థులకు విప్లవ స్వాగతం పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పుల్లూరి సింహాద్రి పిడమర్తి భరత్ మాట్లాడుతూ నూతనంగా కళాశాలకు వస్తున్న విద్యార్థులకు స్వాగతం చెబుతూ విద్యారంగ సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తూ విద్యార్థులు హక్కుల కోసం పోరాడుతున్నటువంటి విద్యార్థి సంఘం పిడిఎస్.యు అని అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వారన్నారు. గత సంవత్సరంలో ఇవ్వాల్సిన పెండింగ్ స్కాలర్ షిప్ లు నేటి వరకు విడుదల చేయకపోవడం మూలంగా విద్యార్థులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని వారు అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని, హాస్టల్, కాలేజీ, స్కూల్లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని, హాస్టల్స్ కు సొంత భవనాలు నిర్మాణం చేయాలి ప్రతి మండలంలో గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి అని వారు డిమాండ్ చేశారు. విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్.యు నాయకులు మమత, సంధ్య, శైలజ, వెన్నెల, మానస, పవన్, వినయ్, మహేష్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్య కు మంత్రి పదవి ఇవ్వాలి

ప్రజా గొంతుక న్యూస్/ యాదాద్రి



ఆత్మకూరు మండల కేంద్రంలో తాజా మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు జెన్నాయికోడే నగేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య బీర్ల ఫౌండేషన్ స్థాపించి ప్రజా క్షేత్రంలో నిత్యం ప్రజా సేవా కార్యక్రమాలను చేస్తూ ప్రజా అభిమానాన్ని చూరగోని తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన యాదాద్రి పుణ్యక్షేత్రం నెలకొన్న ఆలేరు నియోజక వర్గంలో 50 వేల మెజారిటీ ఓట్లతో తిరుగులేని విజయాన్ని సాధించిన బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి బీసీ సామాజిక వర్గ శాసన సభ్యులు

బీర్ల ఐలయ్య కి అధిష్టానం ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే , సోనియా గాంధీ , రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీ , సీఎం రేవంత్ రెడ్డి , పెద్దలు మల్లు భట్టి విక్రమార్క , నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆలోచన చేసి మంత్రి పదవి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు .

## ఘనంగా బాబు జగ్జీవన్ రావు వర్ధంతి కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు భారత తొలి ఉపప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్



వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురంశెట్టి కిషోర్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూహక్కుల కోసం భిక్షమెత్తకండి– పోరాడి సాధించుకోండి!! అన్న నినాదాన్ని ఈ సమాజానికి అందించిన గొప్ప పోరాటయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ లో స్వాతంత్ర సమరయోధునిగా, మంత్రిగా, ఉప ప్రధానిగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భారతదేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం. భారతదేశానికి ఉప ప్రధానిగా దళిత బహుజనులకు అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దార బాలరాజు మున్సిపల్ కౌన్సిలర్లు కోన ధని కుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, ముప్వ వెంకయ్య బాబు, బాలు నాయక్, పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, పల్లపోతు ప్రసాదరావు, సిద్ధంశెట్టి సందీప్, జింకల కోటేశ్వరరావు పుల్లూరి బాబు, దూదేకుల జానీ, తుమ్మల శ్రీనివాసరావు మరియు పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిద్దాం

**శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్బంగా పండ్ల మొక్కను నాటిన**

**బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సారా కుమార్ గౌడ్**



**ప్రజా గొంతుక /జులై 06(రంగా రెడ్డి జిల్లా బ్యూరో**

జన్ సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. సారా కుమార్ గౌడ్ మాట్లాడుతూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ లేకుంటే జన్ సంఘ్ లేదు. జన్ సంఘ్ లేకుంటే భారతీయ జనతా పార్టీ లేదు, కాశ్మీర్ 370ఆర్టికల్ రద్దు అనే ఎజెండా ఉండేది కాదు అని అన్నారు. ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ నహి చలుంగా, చలుంగా అనే నినాదం తో ముందుకెళ్లారు అని అన్నారు.అలాగే డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్బంగా మోదీ పిలుపు మేరకు సారా కుమార్ గౌడ్ ఒక పండ్ల మొక్కను నాటడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## గంజాయితో పట్టుబడిన వారికి ఉస్మానియా మెడికల్ కాలేజీ తో సంబంధం లేదు

డా యం.రాజీవ్,ఎం.డి.
కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :– గంజాయి కొనుగోలు చేస్తూ పట్టుబడిన మెడికోలకు ఉస్మానియా మెడికల్ కాలేజీ కి ఎలాంటి సంబంధం లేదని, వారు ఉస్మానియా కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు అని డా యం.రాజీవ్,ఎం.డి.

కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఉస్మానియా మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శు క్రవారం కోటి బస్టాండ్ సమీపంలో గంజాయి కొనుగోలు చేస్తూ పోలీసులకు పట్టుబడిన డాక్టర్ కె.మణికందన్, డాక్టర్ వి.అరవింద్ లో గతంలో ఉస్మానియా కాలేజీలో చదివినట్లు అయన తెలిపారు. మణికందన్ 2022 లో అకాడమిక్ ఇంటర్న్ షిప్ పూర్తిచేసుకుని ప్రస్తుతం ఉస్మానియా హాస్పిటల్ లో సీనియర్ రెసిడెంట్ డాక్టర్ గా పనిచేస్తున్నట్లు తెలిపారు. అలాగే అరవింద్ కూడా కాలేజీలో ఎంబీబీఎస్ చదివి వెళ్లిపోయినట్లు చెప్పారు. ఇలా కాలేజ్ కు సంబంధం లేని వారు గంజాయి కేసులో పట్టుబడితే ఉస్మానియా మెడికల్ కాలేజీ విద్యార్థులని చెప్పడం బాధాకరమన్నారు. ఇంకా పదిమంది వైద్య విద్యార్థులు ఉన్నారని చెప్పడం కూడా సరైనది కాదని తెలిపారు. గత నెల 26వ తేదీన కాలేజీలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా కార్యక్రమం నిర్వహించి ర్యాలీ కూడా చేపట్టినట్లు తెలిపారు. నిరంతరం విద్యార్థులను మానిటరింగ్ చేయడం జరుగుతుందని చెప్పారు. కళాశాలకు సంబంధంలేని వారు గంజాయి కేసులో పట్టుపడితే కాలేజీ పేరు చెప్పడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. కాలేజీలో ఎలాంటి మాదక ద్రవ్యాలు వినియోగం జరగడం లేదని డా యం.రాజీవ్,ఎం.డి. కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ స్పష్టం చేశారు. వదంతులు నమ్మవద్దని సూచించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే భీర్ల ఐలయ్య



ప్రజా గొంతుక న్యూస్/ యాదాద్రి

ఆత్మకూరు మండలకేంద్రానికి చెందిన ఎలిమినేటి దామోదర్‌రెడ్డి, అదేవిదంగా పల్లెపహాడ్ గ్రామానికి చెందిన సంధ్య, వెంకటేష్ లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ నిధి చెక్కులను సీఎంఆర్ ఎఫ్ లబ్ధిదారులకు అందచేసిన ప్రభుత్వవిప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య గారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షులు యాస లక్ష్మ రెడ్డి,నాయకులు ముద్దసాని సిద్ధులు,మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతాగని మల్లేష్,దొంతరబోయిన భాస్కర్,ఏగ్గిరి యాదగిరి,పంజాల నరసయ్య,బొంత అంజయ్య,ఉగ్గే నరేష్,పంజాల చిన్న పెంటయ్య తదితరులు పాల్గొన్నారు...

# పేకాట రాయుళ్ల అరెస్ట్

మనోహరాబాద్ 06జూలై(ప్రజా గొంతుక)

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం జీడిపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై సుభాష్ గౌడ్ తెలిపారు. గ్రామంలో అర్ధరాత్రి సమయంలో పేకాట ఆడుతున్నారన్న పక్క సమాచారంతో తాము దాడులు నిర్వహించామని,దాడుల్లో నలుగురు వ్యక్తులను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. సుమారు 22 వేల 460 రూపాయలు,మూడు సెల్ ఫోన్లు, పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. మండలంలో పేకాటకు సంబంధించిన,ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను కొనసాగిద్దాం



శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్బంగా పండ్ల మొక్కను నాటిన
బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సారా కుమార్ గౌడ్
ప్రజా గొంతుక /జులై 06(రంగా రెడ్డి జిల్లా బ్యూరో

జన్ సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. సారా కుమార్ గౌడ్ మాట్లాడుతూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ లేకుంటే జన్ సంఘ్ లేదు. జన్ సంఘ్ లేకుంటే భారతీయ జనతా పార్టీ లేదు, కాశ్మీర్ 370ఆర్టికల్ రద్దు అనే ఎజెండా ఉండేది కాదు అని అన్నారు. ఏక్ దేశ్ మే దో విధాన్, దో ప్రధాన్ నహి చలుంగా, చలుంగా అనే నినాదం తో ముందుకెళ్లారు అని అన్నారు.అలాగే డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్బంగా మోదీ పిలుపు మేరకు సారా కుమార్ గౌడ్ ఒక పండ్ల మొక్కను నాటడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే భీర్ల ఐలయ్య

ప్రజా గొంతుక న్యూస్/ యాదాద్రి

ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన ఎలిమినేటి దామోదర్ రెడ్డి, అదేవిదంగా పల్లెపహాడ్ గ్రామానికి చెందిన సంధ్య, వెంకటేష్ లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహాయ నిధి చెక్కులను సీఎంఆర్ ఎఫ్ లబ్ధిదారులకు అందచేసిన ప్రభుత్వవిప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య గారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షులు యాస లక్ష్మ రెడ్డి,నాయకులు ముద్దసాని సిద్ధులు,మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతాగని మల్లేష్,దొంతరబోయిన భాస్కర్,ఏగ్గిరి యాదగిరి,పంజాల నరసయ్య,బొంత అంజయ్య,ఉగ్గే నరేష్,పంజాల చిన్న పెంటయ్య తదితరులు పాల్గొన్నారు...



## జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన... జిల్లా,దివ్యాంగులసేవాసంఘంఅధ్యక్షులుచంటిబాబు.



ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

బగద్వాలజిల్లా దివ్యాంగులసేవాసంఘం అధ్యక్షుడు చంటిబాబు ఆధ్వర్యంలో ఆ సంఘం సభ్యులు వారి డిమాండ్ల సాధనకోసంగద్వాలపట్టణంలోర్యాలీనిర్వహించారు.

ఈసందర్భంగా,సంఘంఅధ్యక్షుడుచంటిబాబుమీడియాతోమాట్లాడుతూ, దివ్యా%శీ%గుల సేవా సంఘంహక్కులడిమాండ్లు తెలియజేస్తూ, జిల్లా దివ్యా%శీ%గులసేవాసంఘం ఆధ్వర్యంలో సంఘం సభ్యులు చట్ట ప్రకారం వారికీరావాల్సినహక్కులుఅనగా(1)దివ్యా%శీ%గుల పెన్షన్ రూ 6,000/– రూపాయలు పెంచాలనీ (2)100శాతంవికలత్వం ఉన్న దివ్యా%శీ%గులకు రూ15,000/–రూపాయలకు పెంచాలనీ,(3) ఆర్టీసీబస్సులలోదివ్యా%శీ%గుల కు100శాతంఉచిత రవాణాసౌకర్యంకల్పించాలనీ(4)దివ్యా%శీ%గులకు వివాహ ప్రోత్సాహకాలు తొందరగాఅందేలాచూడాలనీ(5) బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలనీ(6)దివ్యా%శీ%గులకు సంఘాలు ఏర్పాటు చేసి బ్యాంక్ ల ద్వారా లోన్లుమంజూరుచేయాలనీ(7)ప్రభుత్వకార్యాలయాలయందుతప్పనిసరిగా ర్యాంపులుఏర్పాటు చేయాలనీ (8) 2016 దివ్యా%శీ%గుల,చట్టం 92 దివ్యాంగుల చట్టాన్ని ప్రతిపోలీస్, స్టేషన్లోసక్రమంగాఅమలయ్యేవిధంగాచూడాలనిప్రతిగ్రామంలో దివ్యాంగుల చట్టాల గురించిఅవగాహనకార్యక్రమాలునిర్వహించాలని (9) తెలంగాణప్రభుత్వం కల్పిస్తున్న 6 గ్యారంటీ లుఅందరిదివ్యా%శీ%గులకు మొదటి ప్రాధాన్యత గా అమలయ్యే విధంగా చూడాలని జోగుళా%శీ%బ గద్వాల జిల్లా కలెక్టర్,బిఎం.సంతోష్,కి,జిల్లాదివ్యా%శీ%గులసేవాసంఘం అధ్యక్షుడు చంటిబాబు ఆధ్వర్యంలోవినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలోవీరయ్య గౌడ్, జయంతుడు హనుమంతు, అల్లపాడు రమేష్, తిరుమలేష్, నవసత్ అలీ, కొండపల్లి కృష్ణ,ఎండిఖలీల్,పరశురాముడు, వెంకటేష్, ఎండిధోని,ఆంజనేయులు, దార్లపల్లి దవులు, సతీష్ మద్దిలేటి, వడ్డే కృష్ణ,తదితర సభ్యులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ను ముంచింది రొయ్యల పులుసే!..

సెంటర్ ఫిలిం బోర్డ్ మెంబర్ ఇ.శీను నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :– కేసీఆర్ ను రొయ్యల పులుసు, చేపల పులుసు కొంప ముంచాయని, ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే కాంగ్రెస్ మంత్రుల ఉద్యోగాలు కూడా పోతాయని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో వచ్చేది బీజేపీయేనని సెంటర్ ఫిలిం బోర్డ్ మెంబర్ ఇ.శీను నాయక్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజా గొంతుక న్యూస్ తో చిట్ చాట్ లో మాట్లాడిన ఆయన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై పలు విమర్శలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ ను రొయ్యల పులుసు, చేపల పులుసు కొంప ముంచాయని ఆరోపించారు.



ఒక పార్టీ గుర్తుపై గెలిచి పార్టీ మారితే రాజీనామా చేయాలని వాళ్ళ మేనిఫెస్టోలో పెట్టారు. కానీ వారు అమలు చేయడం లేదని మండిపడ్డారు. 25 మంది టచ్ లో ఉన్నారని చెబుతున్నారని.. అదే జరిగితే ఆ స్థానాలన్నింటికీ బై ఎలక్షన్ జరగాల్సి ఉంటుందని, అలా జరిగితే ఆ స్థానాలన్ని బీజేపీ గెలుస్తుందని, అప్పుడు ప్రధాన ప్రతిపక్ష హోదా బీజేపీకే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలు ఉండవు కాబట్టి కే కేశవ్ రావు ఒక్కడే రాజీనామా చేశారని, మరి మిగతా వాళ్ళు ఎందుకు రాజీనామాలు చేయడం లేదని ఆయన నిలదీశారు. అలాగే కేసీఆర్ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వకపోవడం వల్లనే కాంగ్రెస్ కు పదవులు వచ్చాయని, వీళ్ళు హామీలో ఇచ్చినట్లుగా భర్తీ చేయకుంటే కాంగ్రెస్ మంత్రుల ఉద్యోగాలు పోవడం ఖాయమని అన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఉద్యమాలు చేస్తే.. మాపై లాఠీచార్జి చేసారని, రాష్ట్రంలో ఇప్పుడు అదే పరిస్థితి ఉందని, మా నేతల ఇండ్లలోకి వెళ్లి మరీ జుట్టు పట్టి లాగి మరీ కొడుతున్నారని ఆరోపించారు. ఈడీ కేసులు ఉన్నవారిని బీజేపీలో చేర్చుకోబోమని తేల్చి చెప్పారు. జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశంలో మహిళలు అని కూడా చూడకుండా దాడి చేశారని ఫైర్ అయ్యారు. అలాగే వచ్చేసారి జీహెచ్ఎంసీ సమావేశంలో ఎంఐఎం వర్సెస్ బీజేపీ మధ్య పోటీ ఉంటుందని చెప్పారు. ఎంఐఎం పార్టీ గోడమీద కూర్చొని, ఎవరు అధికారంలోకి వస్తే వాళ్ళతో కలుస్తుందని, బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే ఎంఐఎం నేతలు ఇతర ప్రాంతాల్లో తిరగగలరా అయన ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి, ఒవైసీ కుమ్మక్కయ్యారని, వారి వారి బిజినెస్, ఆర్థిక లావాదేవీల గురించి మాత్రమే వాళు ్ళ కలుస్తారని విమర్శలు చేశారు. ఇద్దరు సీఎంల భేటీని మేము స్వాగతిస్తున్నామని, రెండు రాష్ట్రాల ప్రజలకు అన్యాయం జరగకుండా.. న్యాయం జరగాలని కోరుకున్నారు. అలాగే సెంటిమెంట్ రెచ్చగొట్టి మరో ఉద్యమం చేసి లబ్ది పొందాలని, కొందరు గోతికాడ నక్కలా ఎదురు చూస్తున్నారని, అలాంటి పరిస్థితి మళ్ళీ రానివ్వొద్దని ప్రభుత్వానికి సూచించారు. ఇక వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో వచ్చేది బీజేపీయేనని సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ ఇ. శ్రీను నాయక్ స్పష్టం చేశారు.

# ప్రతి ఒక్కరు విరిగా మొక్కలు నాటాలి తద్వారా సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలి జిల్లా కలెక్టర్ - జితేష్ వి పాటిల్







ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) జులై 6 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని రుద్రంపూర్ గ్రామపంచాయతీ నందుగల జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ నందు ముఖ్యఅతిథిగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ను రుద్రం పూర్ కాంగ్రెస్ యూత్ లీడర్ వాసంపల్లి వినయ్ కుమార్ శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు అనంతరం విఐపి ప్లాంటేషన్ మరియు కిచెన్ గార్డెన్ మొక్కలను నాటడం జరిగినది. ఈ యొక్క పాఠశాల ఆవరణలో మొత్తం 1000 మొక్కలకు గాను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ నేడు మొక్కలను నాటిపర్యావరణ పరిరక్షణ మొక్కల పరిరక్షణ మరియు హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టినారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో కరివేపాకు మునగ వెలగా చింత పూల మొక్కలు మహావృక్షాలకు సంబంధించినవి అన్ని రకాలు పాఠశాల నందు పిల్లలకు వంటకు పనికొచ్చే మొక్కలు అన్ని కూడా నాటించడం జరిగింది. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో సిపిఐ నాయకులు సరిగంట శ్రీనివాస్ పలు సమస్యలపై కలెక్టర్కు వినతిపత్రం అందజేశారుఇట్టి కార్యక్రమంలో లోకల్ బాడీస్ ఎం విద్యాచందన,ఎంపీపీ బాధావత్ శాంతి, ఎంపీటీసీలు పరమేశ్వర్ , ఆర్తి మర్నాడ్, ఎంపీడీవో వి డివి అశోక్ కుమార్, ఎంపీఓ గుంటి సత్యనారాయణ, ఎంఈఓ జుంకీలాల్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సుజాత, మరియు వారి కమిటీ సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి వై చెన్నకేశవ, ధన్బాద్ కార్యదర్శి కే ఉపేందర్, ఈజీఎస్ ఏపిఓ ఎం రఘుపతి, ఈసీ పిల్లి నాగరాజు, టి ఏ లు అనిల్ కుమార్ యశ్వంత్ కోటేష్ ఫీల్డ్ అసిస్టెంట్లు కేస్లీ ఆదినారాయణ దేవదాస్ %వస్త్రం% సిబ్బంది మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బాలాజీ, టీచర్స్ విద్యార్థినీ విద్యార్థులు మొదలగు వారు విరిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# ఆటో డ్రైవర్ పై హత్యాయత్నం

## కత్తితో దాడి పరారీలో నిందితుడు

ప్రజా గొంతుక న్యూస్ (ప్రతినిధి) జూలై 6 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,చుంచుపల్లి మండలం సింగరేణి కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్ ఏరియాలోని గౌతమ్ పూర్ కాలనీలో ఒక వ్యక్తి పై మరో వ్యక్తి కత్తితో హత్యయత్నానికి పాల్పడిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. గౌతమ్ పూర్ కాలనీలో నివాసముంటున్న ఓ వ్యక్తి అదే ఏరియా కు చెందిన ఈశ్వర్ అనే వ్యక్తిపై కత్తితో దాడి చేశాడు. అయితే ఇరువురు ఆటోలు నడుపుతూ జీవనం సాగిస్తున్నారు. ఈ సంఘటనలో ఈశ్వర్ కు తీవ్ర గాయాలు కాగా స్థానికులు సింగరేణి ప్రధాన ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్సను అందిస్తున్నారు. సంఘటన స్థలాన్ని డిఎస్పి అబ్దుల్ రెహమాన్, సీఐ రమేష్ లుపరిశీలించారు. సంఘటనపై రెండవ టౌన్ సిఐ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు సంఘటనకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.



# బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు

ప్రజా గొంతుక /బచ్చన్నపేట మండలం



బచ్చన్నపేట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎంఎస్పి మండల నాయకులు పాకాల కుమ్మర స్వామి మాదిగ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి అల్వాల రాజు మాదిగ సీనియర్ నాయకులు అల్వాల నర్సింగరావు మాదిగ నల్ల అంజయ్య మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అయితే వాటిని అమలుపరిచే విధంగా కృషి చేసిన గొప్ప నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ దేశంలో సామాజిక న్యాయం సాధన కోసం కృషిచేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రావ్ అణగారిన వర్గాల సంక్షేమం కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త స్వతంత్ర సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ దళిత బహుజనుల సంక్షేమం కోసం అవిశ్రాంతి కృషి చేసిన భారతదేశ ఉప ప్రధానిగా దేశానికి విశేష సేవ బంధించిన గొప్ప మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ తను కార్మిక శాఖ మంత్రిగా వ్యవసాయ శాఖ మంత్రిగా,మరెన్నో శాఖలకుగా మంత్రిగా పని చేసి దేశ ఉప ప్రధానిగా ఎన్నో ప్రశంసలు అందుకున్నారు అని అన్నారు ఈ కార్యక్రమంలో, మల్యాల బాల నర్సయ్య, కర్రె శ్రీనివాస్, పైసా బిక్షపతి, కొల్లూరు రవి, అల్వాల ఇస్తారి, గంధమల్ల కిష్టయ్య, మన పెల్లి భూమయ్య, రాములు, ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు

# డెంగ్యూ, మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి:: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

బయటి ఆహారం తీసుకోవద్దు.
కాచి చల్లార్చిన నీటిని తాగాలి.
ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి: కె అనిల్ కుమార్, ములుగు.




ములుగు జులై 6: డెంగ్యూ, మలేరియా రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్ర ణకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో సీజనల్ వ్యాధుల నియంత్రణపై జిల్లా స్థాయి కో ఆర్డినేషన్ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో చాలా మంది చెరువులు వాగులు చలిమల ద్వారా వచ్చే సహజసిద్ధమైన త్రాగు నీటిని ఉపయోగిస్తు న్నారని కానీ అలా చేయడం సురక్షితం కాదని, ఈ నేపథ్యంలోనే స్థానికంగా ఉండే ఆశ కార్యకర్తలకు, అంగన్వాడీ టీచర్ లకు, మహిళ సంఘాల సభ్యులు లకు సీజనల్ వ్యాధుల పట్ల ప్రత్యేక అవ గాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలని దీని ద్వారా స్థానికంగా గ్రామ ప్రజలకు వారు అవగాహన కల్పిస్తారని కలుషిత నీరు త్రాగడం వల్ల అనేక వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు.ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలని, ఎక్కడపడితే అక్కడ నీటిని త్రాగవద్దని సూచించారు. పాఠశాలల్లో బ్లీచింగ్ పౌడర్ ను అందుబా టులో ఉంచాలని, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. డెంగీ, మలేరియా, విష జ్వరాలు ప్రబలకుండా పకడ్బందీగా వ్యవహరించాలని సూచించారు.అటవీ ప్రాంతంలో ఉండే గుత్తి కోయ గ్రామాలలో మలేరియా డెంగ్యూ వ్యాధులను నియంత్రించడానికి ప్రత్యేక అధికారులు స్థానిక అధికారులు నిరంతరం గ్రామాలను పర్యవేక్షిస్తూ పరిశీలిస్తూ అప్రమత్తం చేయాలని సూచించారు. గ్రామాల్లో శానిటేషన్ ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, తాగునీరు కలు షితం కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. దోమల వ్యాప్తిని నివారించాలని, మురికి గుంటల్లో ఆయిల్స్ బాల్స్ వేయాలని సూచించారు. ప్రజలు ఇండ్ల వద్ద పరిశుభ్రత పాటించాలని, బయట ఆహారం తీసుకోవద్దని తెలిపారు. వర్షాకాలంలో తాజా కూరగా యలు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం గ్రామాల్లో డ్రై డే నిర్వహించా లన్నారు. గ్రామాల్లో మంచినీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించా లని పేర్కొన్నారు.ప్రత్యేకంగా గుత్తి కోయ ప్రాంతంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడం కోసం స్థానిక ప్రజలను అప్రమత్తం చేయడం కోసం హెల్త్ వాలింటర్ ను ఏర్పాటు చేయాలనిసూచించారు.ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా సురక్షితమైన మంచి నీటిని అందించడం జరుగు తుందని, మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను నిరంతరం శుభ్రం చేయాలని సూచించారు.గ్రామాలలో 10 సంవత్సరాలకు ఆరోగ్య స్థితిగతులు ఇప్పటి స్థితిగతులు చాలా మార్పు వచ్చిందని కావున జబ్బు బారిన పడేవారి సంఖ్య చాలా తగ్గిందని తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ అజయ్ కుమార్ తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైందికనుక ఆరోగ్య మంత్రి ఆదేశం మేరకు జిల్లాల్లో పర్యవేక్షణలో భాగంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన అనని తెలుపుతూ అన్ని రకాల పరీక్షలు మరియు మందులు ఆశా స్థాయి నుండి జిల్లా ఆసుపత్రి స్థాయి వరకు అంతట మూడు నెలలకు సరిపడ అందుబాటులో ఉండాలని, సస్పెక్టెడ్ డెంగ్యూ ,మలేరియా కేసులను తగిన చికిత్సను అందించి పరిస్థితిని బట్టి పై ఆసుపత్రికి రిఫర్ చేయాలని ముఖ్యంగా జిల్లా ఆస్పత్రిలో కలుషిత నీటి ద్వారా వచ్చే వ్యాధులకు మరియు కీటక జనతా వ్యాధులకు సంబంధించి వేరువేరు వార్డులను నిర్వహించాలని, ప్రతి రిఫరల్ కేసు యొక్క ట్రాకింగ్ ఉండాలని తెలియజేశారు, ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్ క్యూర్అనే నినాదంతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, జిల్లాలో ఆరోగ్యశాఖ, ఉమెన్ హెల్త్ అండ్ చైల్డ్ మరియు పంచాయతీరాజ్ తదితర శాఖలందరూ సిబ్బంది కింది స్థాయి నుండి పై స్థాయి వరకు సమన్వయంతో పని చేస్తూ రాబోయే రోజుల కార్యాచరణను సిద్ధం చేసుకోవాలని తెలియజేశారు, ఆస్పత్రిలో ఇన్ఫ్రాస్ట్రక్చర్ మరియు విద్యుత్ సరఫరా అంతరాయాలను బ్లడ్ బ్యాంకుల్లో థియేటర్లో డెలివరీ రూమ్స్ లో వార్డులలో ఉండకూడదని తెలియజేశారు. ఈ కోఆర్డినేషన్ మీటింగ్ లో డి ఎం అండ్ హెచ్ ఓ, అల్లెం అప్పయ్య మాట్లాడుతూ ములుగు జిల్లా గత సంవత్సరం స్థితిగతులను, సమస్య ఆత్మక ప్రాంతా లను ,వాటిని ఎదుర్కొన్న తీరును వివరించారు.ఈ సమావేశంలో ఏరియా ఆసుపత్రి సూరింటెండెంట్ జగదీశ్వర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ లాల్, ప్రోగ్రాం అధికారి రవీందర్, ఏటూర్ నాగారం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ సురేష్, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ జినకల దుర్గారావు, ఎంపీడీవోలు, భాస్కర్, ఏ పీ ఓ లు, పంచాయితీ సెక్రటరీ లు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి ని కలిసిన దారం యువరాజ్ ముదిరాజ్..

ప్రజా గొంతుక న్యూస్బీబీ

డిల్లీ లో కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆహారం మరియు ప్రజా పంపిణీ శాఖ కేంద్ర మంత్రి అయిన నిముబెన్ భంబానియా ని మర్యాద పూర్వకం గా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ ముదిరాజ్ సమాజ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు దారం యువరాజ్ ముదిరాజ్. ఈ కార్యక్రమంలో శ్రవణ్ , సూక్రం,రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఐని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

మనోహరాబాద్ 06జూలై(ప్రజా గొంతుక)

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సుభాష్ గౌడ్ ను శనివారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.కొద్ది రోజుల క్రితం మెదక్ జిల్లా మనోహరాబాద్ ఎస్ఐ కరుణాకర్ రెడ్డి బదిలీ కాగా,వారి స్థానంలో ఎస్ఐ సుభాష్ గౌడ్ వచ్చారు.వారిని కాళ్లకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శాలువాలతో సన్మానించి వారితో కొద్ది సేపు ముచ్చటించారు.న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు సత్వరమగు తగు విచారణ చేసి వారికి న్యాయం చేయాలని కోరుతూ,ప్రజల శ్రేయస్సు కోసం ఎల్లవేళలా కలసి పనిచేయడానికి సిద్ధంగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంద్రకరణ్ గిరిధర్ రెడ్డి,కమ్మరి వెంకటేశం చారి,అచ్చగౌని ప్రభాకర్ గౌడ్,కొత్తకాపు శ్రీనివాస్,ఎరుకలి నర్సింహ,అన్వర్,తుమ్మల రాజు యాదవ్,కిష్ట రెడ్డి,నర్సింహ,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

